



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 239 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 6 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 239 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 6 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# తృతీయ వర్ధంతి



## చిరంజీవి నవులూరి లహరి

**జననం : 11-03-2008** **మరణం : 06-05-2022**

నీ రూపం మా కళ్ళఎదుటనే ఉంది, నీ మాటలు మాకు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయి
నీ చిరునవ్వు మాకు కనిపిస్తూనే ఉంది, నీవులేవనే మాట మా శ్వాసకు అడ్డుపడుతూనే ఉంది,
నీవు మా మధ్యలేకున్నా మా అందరి మనసులు
నీ హృదయాన్ని పలకరించగలవని ఆశతో జీవిస్తున్నాము.

మమ్మల్ని వీడి ఆకస్మిక మరణం పొందిన నీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ....

ఇట్లు : అమ్మ - నాన్న

## నవులూరి సుధీర్ - ప్రమీల

తమ్ముడు : **నవులూరి ప్రదీప్**

మరియు కుటుంబసభ్యులు







# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక　PEN POWER TELUGU DAILY　ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11　సంచిక : 239　పేజీలు : 12　సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)　ప్రచురణ : విశాఖపట్నం　మంగళవారం 6 మే 2025　వెల : 5/-రూ॥

VOLUME :11　ISSUE : 239　PAGES : 12　EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )　PUBLISHED : VISAKHAPATNAM　TUE 6 MAY 2025　PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి

- అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించాలి
- రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి
- పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, పార్టీ ముఖ్య నాయకులకు వైయస్ జగన్ ఆదేశం



**తాడేపల్లి:** కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ముఖ్య నాయకులను ఆదేశించారు. అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించి ధైర్యం చెప్పాలని, రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. అందుబాటులో ఉన్న రీజినల్ కో–ఆర్డినేటర్లు, పార్టీ ముఖ్యనాయకులతో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఫోన్లో మాట్లాడారు. కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలని కోరారు.

**అధికార యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది..**

అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం తడిసిపోవడంతో పాటు అనేక ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వైయస్ జగన్ అన్నారు. వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కళ్లాల్లో, పొలాల్లో రైతుల వద్దనున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం చూపారని, యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉందని తీవ్రంగా మండిపడ్డారు. ఖరీఫ్‌లో ప్రతికూల వాతావరణం, కనీస మద్దతు ధరలు లభించక తీవ్ర ఇబ్బందులు పడ్డ వరి రైతులు.. ఈ రబీ సీజన్‌లో కూడా కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించడం లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు అకాల వర్షాలవల్ల మరింతగా నష్టపోతున్నారంటూ తన దృష్టికి వచ్చిన అంశాలను వైయస్ జగన్ పార్టీ నాయకులతో చర్చించారు. దీంతోపాటు పలు ఉద్యానవన పంటలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన అన్నారు. పంటలు దెబ్బతిన్న

ప్రాంతాల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి రైతులకు బాసటగా నిలవాలని, వారిని ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని వైయస్ జగన్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.



## వైసీపీ ఓటమికి చాలా కారణాలు ఉన్నాయి

- కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే రూ. 1.50 లక్షల కోట్ల అప్పు చేసిందన్న బొత్స
- అభివృద్ధి, సంక్షేమాన్ని జగన్ రెండు కళ్లుగా చూశారని కితాబు
- మూడు టీవీ ఛానళ్లు, పేపర్లతో చంద్రబాబు పబ్బం గడుపుకుంటున్నారని విమర్శ

గత ఎన్నికల్లో వైసీపీ ఓటమిపై ఆ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణుడి చావుకు వంద కారణాలు ఉన్నట్టుగా... వైసీపీ ఓటమికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో ఈరోజు వైసీపీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బొత్స, గుడివాడ్ అమర్ నాథ్, ధర్మశ్రీ, బూడి ముత్యాల నాయుడు, కన్నబాబు, వరుదు కల్యాణి, శోభ హైమావతి, బొడ్డేడ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో ఆయన కూటమి ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే రూ. 1.50 లక్షల కోట్లు అప్పు చేసిందని విమర్శించారు. మళ్లీ పెళ్లి అన్నట్టుగా అమరావతి పనులకు పునఃప్రారంభం చేశారని ఎద్దేవా చేశారు. అమరావతికి వచ్చిన మోదీ ఏం ఇచ్చారని ప్రశ్నించారు.

వివరాలు 2లో..

## భారత రక్షణ శాఖ వెబ్‌సైట్లపై పాకిస్థాన్ హ్యాకర్ల దాడి

- పహల్గామ్ దాడి తర్వాత.. సైబర్ దాడులకు పాల్పడుతున్న పాకిస్థాన్
- సున్నితమైన సమాచారం, లాగిన్ వివరాలు హ్యాకర్ల చేతికి చిక్కి ఉండవచ్చని ఆందోళన
- మరిన్ని సైబర్ దాడులు జరగకుండా భారత రక్షణ వ్యవస్థ అప్రమత్తం



పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, పాకిస్తానీ హ్యాకర్లు భారత రక్షణ రంగ వెబ్‌సైట్లను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ సైబర్ దాడుల వల్ల రక్షణ సిబ్బందికి సంబంధించిన సున్నితమైన సమాచారం, లాగిన్ వివరాలు హ్యాకర్ల చేతికి చిక్కి ఉండవచ్చని

వివరాలు 2లో..

## 'బిగ్ బాస్' ఖరీదైన వ్యభిచారం, అందాల పోటీలతో అమ్మాయిలను ప్రదర్శన వస్తువులుగా మార్చడమే!

- బిగ్ బాస్ యువతను తప్పుదారి పట్టిస్తోందన్న నారాయణ
- పెళ్లి కాని వాళ్లు ఒకే మంచంపై పడుకోవడం ఏమిటని మండిపాటు
- బిగ్ బాస్ ను నిషేధించాలని కొంతకాలంగా ప్రయత్నిస్తున్నానని వెల్లడి




సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ మరోసారి బిగ్‌బాస్ రియాలిటీ షోపై, హైదరాబాద్‌లో జరగనున్న అందాల పోటీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తిరుపతిలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ రెండు కార్యక్రమాలు సమాజానికి, సంస్కృతికి హానికరమని ఆయన అభిప్రాయపడ్డారు.


వివరాలు 2లో..

## పాకిస్తాన్‌లో భూకంపం..

### భయంతో ఇళ్ల నుంచి జనం పరుగులు.. వారంలో రెండోసారి..

ఇస్లామాబాద్: పహల్గాం ఉగ్రదాడితో కయ్యానికి కాలు దువ్వి యుద్ధ భయంతో వణికిపోతున్న పాకిస్తాన్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 4.2 తీవ్రతతో సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో పాకిస్తాన్?లో భూమి కంపించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ పేర్కొంది. పాకిస్తాన్‌లో భూకంపం సంభవించడం వారం వ్యవధిలో ఇది రెండోసారి కావడం గమనార్హం. ఏప్రిల్ 30వ తేదీన కూడా పాకిస్తాన్‌లో భూకంపం కారణంగా కొంత భూభాగం కుదుపునకు లోనైంది. పాకిస్తాన్‌లో ఇటీవల తరచుగా భూకంపాలు

వివరాలు 2లో..




## పహల్గాం దాడిని ఖండిస్తున్నాం..దోషులను వదలొద్దు..

### ప్రధానిమోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్


- ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్... పూర్తి మద్దతుగా ఉంటామని హామీ
- పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన పుతిన్
- దాడికి పాల్పడిన వారిని, వారికి మద్దతు ఇచ్చిన వారిని శిక్షించాలన్న రష్యా అధినేత
- భారత్, రష్యా మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న బలమైన మైత్రి

వివరాలు 2లో..



## ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి భేటీ

- పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి భేటీ
- ఏప్రిల్ 22 పహల్గామ్ దాడి అనంతరం భద్రతా పరిస్థితి, సైనిక సన్నద్ధతపై చర్చ
- పశ్చిమ సరిహద్దుల్లో తాజా పరిస్థితిని ప్రధానికి వివరించిన రక్షణ కార్యదర్శి
- పాకిస్థాన్ నుంచి కొనసాగుతున్న కాల్పుల విరమణ ఉల్లంఘనలు
- ఇప్పటికే పాక్‌పై పలు దౌత్యపరమైన చర్యలు చేపట్టిన భారత్



పాకిస్తాన్‌తో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ నేడు ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అనంతరం

వివరాలు 2లో..

## రాయలసీమ గడ్డ నా అడ్డా... ఖబడ్దార్

### వైసీపీకి బాలకృష్ణ మాస్ వార్నింగ్

- టీడీపీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని బాలయ్య హెచ్చరిక
- ఏడాదిలోపే నియోజకవర్గంలో రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానని వెల్లడి
- టీడీపీ జవాబుదారీతనంతో పనిచేస్తుందని వ్యాఖ్య

రాయలసీమ గడ్డ తన అడ్డా అని... సీమ జోలికి వచ్చినా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వచ్చినా సహించేది లేదని హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వైసీపీ నేతలను తీవ్రంగా హెచ్చరించారు. ఈరోజు హిందూపురం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన, పలు



వివరాలు 2లో..

## ఈ సమస్యపై భారత్, శ్రీలంక ప్రభుత్వాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి



- తమిళనాడు మత్స్యకారుల ఘటనలపై పవన్ ఆందోళన
- సమస్య పరిష్కారానికి భారత్, శ్రీలంక ప్రభుత్వాలు చర్చలు జరపాలని సూచన
- మోదీ, చంద్రబాబుతో కలిసి అమరావతిని అభివృద్ధి చేస్తామని వెల్లడి

బంగాళాఖాతంలో ఇటీవల తమిళనాడుకు చెందిన 24 మంది మత్స్యకారులు శ్రీలంక అధికారుల వల్ల ఇబ్బందులకు గురైన ఘటనలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నాగపట్నం జిల్లా మత్స్యకారులు గాయపడటం బాధాకరమని పేర్కొన్నారు. భారత్, శ్రీలంక మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, తరచూ పునరావృతమవుతున్న

వివరాలు 2లో..



## పాకిస్థాన్‌కు నిధులు ఆపేయండి

### ఏడీబీకి భారత్ విజ్ఞప్తి

- పాకిస్థాన్‌పై దౌత్య ఒత్తిడి పెంచిన భారత్
- పాకిస్తాన్‌కు ఏడీబీ ఆర్థిక సహాయం నిలిపివేయాలన్న భారత్
- ఏడీబీ చీఫ్‌తో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చర్చలు
- ఇటలీ, ఇతర యూరప్ దేశాలతోనూ సంప్రదింపులు జరుపుతున్న భారత్

వివరాలు 2లో..

పహల్గామ్ మారణకాండ నేపథ్యంలో పాకిస్థాన్‌పై దౌత్యపరమైన చర్యలను భారత్ ముమ్మరం చేసింది. పాక్ కు అందుతున్న అంతర్జాతీయ ఆర్థిక సహాయాన్ని నిలిపివేయించే దిశగా

## ఎడిటర్ వ్యూ

### జగన్.. ప్రయోగాలకు ఫుల్ స్టాప్ పెట్టేసినట్లేనా?

# మూడేళ్లకు ముందు నుంచే

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అభ్యర్థుల ఎంపికలో ప్రయోగాలకు వెళ్లకూడదని నిర్ణయించుకున్నారు. శింగనమల నియోజకవర్గంలో వైసీపీ ఎప్పుడూ స్ట్రాంగ్ గా ఉంటుంది. అయితే గత ఎన్నికల్లో జగన్ అతి విశ్వాసంతో చేసిన ప్రయోగం వికటించింది. అది టీడీపీకి వరంగా మారింది. 2019 ఎన్నికల్లో శింగనమల నియోజకవర్గం నుంచి జొన్నలగడ్డ పద్మావతి ఎన్నికయ్యారు. అయితే ఆమెకు 2024 టిక్కెట్ ఇవ్వడానికి నిరాకరించారు. శింగనమల నియోజకవర్గంలో వైసీపీ నేతల్లో తలెత్తిన విభేదాల కారణంగా జొన్నలగడ్డ పద్మావతిని పక్కన పెట్టాల్సి వచ్చింది. అదే సమయంలో 2024 ఎన్నికల్లో ఆమెను కాదని శింగనమల నియోజకవర్గం టిక్కెట్ ను వీరాంజనేయులుకు ఇచ్చారు. ఆయన టిప్పర్ డ్రైవర్ గా ఉన్నప్పటికీ జగన్ తన బొమ్మతో నైనా వీరాంజనేయులు గెలుస్తారన్న నమ్మకంతో టిక్కెట్ ఇచ్చారు.

**టిప్పర్ డ్రైవర్ కు...**

వీరాంజనేయులు టిప్పర్ డ్రైవర్ అని, చంద్రబాబు ఏ టిప్పర్ డ్రైవర్ కైనా ఇచ్చాడా? అంటూ రాష్ట్రమంతటా ఎన్నికల ప్రచారంలో జగన్ పెద్దయెత్తున ప్రచారం చేశారు. తాను పేదల పక్షపాతినని, పార్టీ కోసం కష్టపడిన వారికి టిక్కెట్లు ఇస్తామని, అదే సమయంలో అన్ని సామాజికవర్గాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా డబ్బును చూడనని, కేవలం చట్ట సభలకు తీసుకెళ్లి వారి గొంతును వినిపించడమే లక్ష్యమని బిల్డప్ ఇచ్చారు. అయితే వీరాంజనేయులు గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణిపై వైసీపీ అభ్యర్థి ఎం. వీరాంజనేయులు దాదాపు ఆరువేల పై చిలుకు ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఇప్పుడు వీరాంజనేయులు పార్టీ ని నియోజకవర్గంలో బలోపేతం చేయలేకపోతున్నారు.

**శైలజానాథ్ కే టిక్కెట్...**

అయితే వీరాంజనేయులు స్థానంలో తిరిగి జొన్నలగడ్డ పద్మావతిని తీసుకువస్తారని భావించినా ఇప్పుడు కాంగ్రెస్ నుంచి సాకే శైలజానాథ్ పార్టీలో చేరడంతో ఆయనకు శింగనమల నియోజకవర్గం బాధ్యతలను అప్పగించారు. సాకే శైలజనాథ్ కు మంచి పేరు ఉంది. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా పనిచేశారు. ఆయనకంటూ సొంత వర్గం అంటూ ఉంది. అందుకే జొన్నలగడ్డను, వీరాంజనేయులును పక్కనపెట్టి వచ్చే ఎన్నికల్లో సాకే శైలజానాథ్ కు టిక్కెట్ హామీ జగన్ ఇచ్చేశారంటున్నారు. ఆయనైతే గెలుపు సులువవుతుందన్న నమ్మకంతో జగన్ శైలజానాథ్ కు పార్టీలో కూడా కీలక బాధ్యతలను అప్పగించే యోచనలో ఉన్నారంటున్నారు.

**మూడేళ్లకు ముందు నుంచే...**

ఇక అనేక నియోజకవర్గాల్లో ప్రయోగాలకు దూరంగా ఉండాలని జగన్ డిసైడ్ అయినట్లు తెలిసింది. పాత నేతలతో పాటు నియోజకవర్గాల్లో క్యాడర్ తో టచ్ లో ఉన్న నేతలకు అక్కడే టిక్కెట్లు ఇవ్వాలన్న యోచనలో ఉన్నారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. తన బొమ్మ పనిచేయదని భావించిన జగన్ నియోజకవర్గాల వారీగా ముందు నుంచే అభ్యర్థులను ఎంపిక చేసుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ఎన్నికలకు మూడేళ్లకు ముందుగానే ప్రకటిస్తే జనంలోకి వెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయగలరన్న విశ్వాసంతో జగన్ ఉన్నారు. శింగనమల వంటి నియోజకవర్గాలు మాత్రమే కాకుండా గత ఎన్నికల్లో నియోజకవర్గాలు మారచిన వారిని కూడా వారి పాత స్థానాలకు పంపేయోచనలో జగన్ ఉన్నారని తెలిసింది.

# పహల్గాం దాడిని ఖండిస్తున్నాం..దోషులను వదలొద్దు..

- మొదటి పేజీ తరువాయి

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. ఈ క్రూరమైన దాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం పట్ల పుతిన్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌కు రష్యా పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ హేయమైన దాడికి పాల్పడిన వారితో పాటు, దాని వెనుక ఉన్న సూత్రధారులు, వారికి మద్దతునిచ్చిన వారిని కచ్చితంగా చట్టం ముందు నిలబెట్టి, శిక్షించాలని పుతిన్ నొక్కి చెప్పినట్లు భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. "రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. అమాయకుల మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ ఘోరమైన దాడికి పాల్పడిన వారిని, వారికి మద్దతిచ్చిన వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టాలని ఆయన అన్నారు" అని జైస్వాల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాల నేతలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలనే నిబద్ధతను పునరుద్ఘాటించారు. రష్యా 'విజయోత్సవ దినోత్సవం' 80వ వార్షికోత్సవం సందర్భంగా పుతిన్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది చివర్లో భారత్‌లో జరగనున్న వార్షిక శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావాల్సిందిగా పుతిన్‌ను మోదీ ఆహ్వానించినట్లు విదేశాంగ శాఖ తెలిపింది.

కాగా, కశ్మీర్ దాడి దర్యాప్తులో రష్యా లేదా చైనా వంటి దేశాలు సానుకూల పాత్ర పోషించవచ్చని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కొద్ది రోజుల క్రితం వ్యాఖ్యానించిన నేపథ్యంలో పుతిన్ ఫోన్ కాల్ ప్రాధాన్యత సంతరించుకుంది. రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ ఆర్ఐఏ నోవోస్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసిఫ్ మాట్లాడుతూ, "ఈ సంక్షోభంలో రష్యా, చైనా లేదా పాశ్చాత్య దేశాలు కూడా సానుకూల పాత్ర పోషించగలవని నేను భావిస్తున్నాను. భారత్, మోదీ అబద్ధం చెబుతున్నారా? లేక నిజం చెబుతున్నారా? అని తేల్చేందుకు వారు దర్యాప్తు బృందాన్ని కూడా ఏర్పాటు చేయవచ్చు. అంతర్జాతీయ బృందం నిజాన్ని కనుగొనాలి" అని అన్నారు.

అంతర్జాతీయ దర్యాప్తునకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా సుముఖంగా ఉన్నారని ఆసిఫ్ తెలిపారు. "ఈ ఘటనలో అసలు దోషులెవరో తేలాలి. పాకిస్థాన్ ప్రమేయం ఉందని లేదా పాక్ మద్దతు ఉందని చెప్పడానికి ఆధారాలుండాలి. ఇవి కేవలం ప్రకటనలు, తప్పుడు ఆరోపణలు తప్ప మరేమీ కాదు" అని ఆయన వ్యాఖ్యానించారు. భారత్, రష్యాల మధ్య దశాబ్దాలుగా బలమైన మైత్రి కొనసాగుతోంది. ముఖ్యంగా ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఉన్నప్పటికీ రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంతో ఈ బంధం మరింత బలపడింది. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు ప్రధాని మోదీ, అధ్యక్షుడు పుతిన్ మధ్య వ్యక్తిగతంగా కూడా మంచి సాన్నిహిత్యం ఉంది. గతేడాది అక్టోబర్‌లో ప్రధాని రష్యా పర్యటన సందర్భంగా, "మన మధ్య అనుబంధం ఎంత బలమైనదంటే, ఎలాంటి అనువాదం లేకుండానే మీరు నన్ను అర్థం చేసుకోగలరు" అని పుతిన్ వ్యాఖ్యానించడం గమనార్హం.

# రాయలసీమ గడ్డ నా అడ్డా... ఖబడ్దార్

- మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతలకు ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. తన పర్యటనలో భాగంగా హిందూపురం మండలం ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలను బాలకృష్ణ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు హిందూపురం రెండో పుట్టినిల్లు లాంటిదని గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక దార్శనికత కలిగిన నాయకుడని కొనియాడారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కూడా పూర్తి కాకముందే హిందూపురంలో రూ. 50 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేయించినట్లు బాలకృష్ణ తెలిపారు. నియోజకవర్గ ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ.136 కోట్లతో సమగ్ర నివేదికలు సిద్ధం చేశామని వెల్లడించారు. త్వరలోనే మున్సిపాలిటీ పరిధిలో అధునాతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

1984లోనే ఎన్టీఆర్ ముందుచూపుతో తూముకుంట వద్ద పారిశ్రామిక వాడను

ఏర్పాటు చేశారని, ఆ విషయాన్ని హిందూపురం ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. వీలైతే అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని... విమర్శలు చేయడం మానుకోవాలని వైసీపీకి హితవు పలికారు.

# పాకిస్థాన్‌కు నిధులు ఆపేయండి

- మొదటి పేజీ తరువాయి

భారత కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, పాకిస్థాన్‌కు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని తక్షణమే నిలిపివేయాలని ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ)ని కోరింది. ఇటీవల జరిగిన ఒక సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని ఏడీబీ అధిపతి మసటో కండాతో నేరుగా ప్రస్తావించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పాకిస్థాన్‌కు ఆర్థిక సహకారం కొనసాగించవద్దని ఆమె స్పష్టంగా విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ఈ అంశంపై నిర్మలా సీతారామన్ ఇదివరకే ఇటలీ ఆర్థిక మంత్రితో చర్చలు జరిపారని, పలు ఇతర యూరోపియన్ దేశాలతో కూడా సంప్రదింపులు కొనసాగిస్తున్నారని ఆ వర్గాలు పేర్కొన్నాయి. అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచే వ్యూహంలో భాగంగా, ఫైనాన్షియల్

యాక్షన్ టాస్క్‌ఫోర్స్ గ్రే లిస్ట్‌లో పాకిస్తాన్‌ను చేర్చేందుకు భారత్ ప్రయత్నిస్తోంది. దీంతో పాటు, ఇస్లామాబాద్‌కు వివిధ బహుళపాక్షిక సంస్థల నుంచి అందుతున్న నిధుల ప్రవాహంపై సమీక్ష జరపాలని భారత్ అంతర్జాతీయ సమాజాన్ని కోరుతోంది. ఈ దౌత్యపరమైన చర్యల ద్వారా, ఉగ్రవాదానికి ఊతమిస్తోందనే ఆరోపణలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్‌ను ఆర్థికంగా కట్టడి చేయాలనేది భారత్ ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది.

# ఈ సమస్యపై భారత్, శ్రీలంక ప్రభుత్వాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి

- మొదటి పేజీ తరువాయి

ఈ తరహా ఘటనలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ విషయంలో తక్షణం జోక్యం చేసుకోవాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. ఇరు దేశాల ప్రభుత్వాలు నిర్మాణాత్మక చర్చలు జరిపి, మత్స్యకారుల భద్రతకు, గౌరవానికి భంగం కలగకుండా చూడాలని పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రకాశ్ రాజ్ విమర్శించడం, ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలకు ఏపీ బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి కౌంటర్ ఇవ్వడం తెలిసిందే.

**ఏపీకి అమరావతే ఏకైక, శాశ్వత రాజధాని**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతే ఏకైక, శాశ్వత రాజధానిగా నిలుస్తుందని పవన్ స్పష్టం చేశారు. ఇది కేవలం కాంక్రీట్ నిర్మాణాల సముదాయం కాదని, ప్రజాస్వామ్యానికి, జవాబుదారీతనానికి, న్యాయానికి ప్రతీకగా ఉంటుందని ఆయన అన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలను కొనియాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వారు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు సహకారంతో అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. యువత ఉద్యోగాల కోసం ఇతర నగరాలకు వలస వెళ్లే అవసరం లేకుండా అమరావతే ఉపాధి అవకాశాల కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

గత ఐదేళ్లలో రాజధాని రైతులు తీవ్రంగా నష్టపోయారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. 29 వేలకు పైగా రైతులు 34 వేల ఎకరాలకు పైగా భూములను త్యాగం చేస్తే, గత ప్రభుత్వం వారి త్యాగాలను అవమానించిందని మండిపడ్డారు. రైతులు రోడ్లపైకి వచ్చి ముళ్ల కంచెల మధ్య ఆందోళనలు చేయాల్సి వచ్చిందని, లాఠీ దెబ్బలు తిని, కేసులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఎంతోమంది రైతులు ఈ క్రమంలో ప్రాణాలు కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. ఆనాడు రైతులు పడ్డ కష్టాలను ప్రధాని దృష్టికి తీసుకెళతామని, అమరావతే రాజధానిగా ఉంటుందని తాను హామీ ఇచ్చానని, నేడు ఆ మాట నిలబెట్టుకుంటున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు.

# 'బిగ్ బాస్' ఖరీదైన వ్యభిచారం, అందాల పోటీలతో అమ్మాయిలను ప్రదర్శన వస్తువులుగా మార్చడమే!

- మొదటి పేజీ తరువాయి

బిగ్‌బాస్ షో సమాజానికి ఏ మాత్రం ఉపయోగపడని కార్యక్రమమని నారాయణ విమర్శించారు. ఇది యువతను తప్పుదారి పట్టిస్తోందని, కళారంగానికి సైతం కళంకం తెస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "బిగ్‌బాస్ వ్యవహారం చూస్తే.. చీప్ వ్యభిచారం వద్దు, కాస్ట్లీ వ్యభిచారం చేయండి అన్నట్టుంది" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. వివాహం కాని వారు ఒకే మంచం మీద పడుకోవడం వంటివి ప్రసారం చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమాన్ని 24 గంటలు ప్రత్యక్ష ప్రసారం చేస్తే ఇంకా దారుణమైన దృశ్యాలు చూడాల్సి వచ్చేదని అన్నారు. బిగ్‌బాస్ షోను నిషేధించాలని తాను గత కొంతకాలంగా ప్రయత్నిస్తున్నానని నారాయణ తెలిపారు. ఈ విషయంలో పోలీసుల నుంచి జిల్లా కోర్టు వరకు సంప్రదించినా రెండేళ్లుగా తన పిటిషన్‌ను స్వీకరించలేదని, చివరికి హైకోర్టు స్పందించిందని చెప్పారు. తన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, బిగ్‌బాస్ నిర్వాహకులతో పాటు షో వ్యాఖ్యాత నాగార్జునకు కూడా నోటీసులు జారీ చేసిందని వెల్లడించారు. ప్రజలకు మేలు చేసేలా, ఈ కార్యక్రమాన్ని నిలిపివేస్తూ కోర్టు తీర్పు ఇస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన అందాల పోటీలపైనా నారాయణ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి పోటీలు మహిళలను కేవలం అందాల ప్రదర్శన వస్తువులుగా మార్చడమేనని ఆయన ఆరోపించారు. పనికిమాలిన వస్తువుల అమ్మకాల కోసం మహిళల అందాన్ని వాడుకుంటున్నారని అన్నారు. బిగ్‌బాస్ ఎంత హీనమైనదో, అందాల పోటీలు కూడా అంతేనని, ఈ రెండూ మహిళా జాతిని కించపరిచే కార్యక్రమాలని అభిప్రాయపడ్డారు. అందాల పోటీల వల్ల పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని చెప్పడం అవమానకరమని ఆయన విమర్శించారు.

భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలు ప్రపంచానికే ఆదర్శమని, అలాంటిది బిగ్‌బాస్ వంటి కార్యక్రమాల నుంచి మనం నేర్చుకోవాల్సింది ఏమీ లేదని నారాయణ హితవు పలికారు. పవిత్రమైన భారతీయ సంస్కృతిని నాశనం చేయడానికే ఇలాంటివి పుట్టుకొస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## పాకిస్తాన్‌లో భూకంపం..

- మొదటి పేజీ తరువాయి

సంభవిస్తుండటం గమనార్హం. 2005లో పాకిస్తాన్?లో సంభవించిన భారీ భూకంపం కారణంగా 74 వేల మంది చనిపోయారు. అసలే.. పహల్గాం ఉగ్రదాడి అనంతర పరిణామాలతో పాకిస్తాన్ ప్రజలు యుద్ధ భయంతో వణికిపోతుంటే భూకంపం మరింతగా బెంబేలెత్తించింది.

ఇక.. యుద్ధం విషయానికొస్తే.. పాకిస్తాన్?కు ఇండియాతో యుద్ధం చేయాల్సి వస్తే.. ఆ దేశం వద్ద సరిపడా ఆయుధాల్లేవని తెలుస్తున్నది. కేవలం 4 రోజులకు సరిపడా శతఘ్ని గుండ్లు (యాంటీ –ఏయిర్‌క్రాఫ్ట్ గన్ అమ్యునిషన్) మాత్రమే ఉన్నట్లు ఓ నేషనల్ మీడియా స్పష్టం చేసింది. ఇండియాతో పాకిస్తాన్ దీటుగా పోరాడలేదని, కొద్ది రోజుల్లోనే వెనుకడుగు వేసే పరిస్థితి ఉంటుందని తెలిపింది. పాకిస్తాన్ ఆర్మీకి కీలక ఆయుధాలు, బుల్లెట్లు సరఫరా చేయడంలో పాకిస్తాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్ (పీవోఎఫ్) తీవ్రంగా విఫలమైంది. ప్రపంచవ్యాప్తంగా ఆయుధాలకు డిమాండ్ పెరగడమే దీనికి కారణమని తెలుస్తున్నది. దీనికి తోడు పీవోఎఫ్.. వద్ద ఆయుధాల తయారీకి సౌకర్యాల్లేవు. 15 ఎంఎం ఆర్టిలరీ షెల్స్?ను పాకిస్తాన్ ఇటీవల ఉక్రెయిన్?కు అమ్ముకోవడంతో తీవ్ర కొరత నెలకొన్నది. ఇప్పుడు ఉన్నవి కేవలం 96 గంటలకు మాత్రమే సరిపోతాయని ఓ నివేదిక వెల్లడించినట్లు తెలుస్తున్నది.

# వైసీపీ ఓటమికి చాలా కారణాలు ఉన్నాయి

- మొదటి పేజీ తరువాయి

కూటమి నేతల ప్రచార పిచ్చితో సింహాచలం ఆలయం వద్ద ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయని అన్నారు. ఈ మరణాలన్నీ ప్రభుత్వం హత్యలేనని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా జగన్ చూశారని బొత్స అన్నారు. చంద్రబాబు తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కూటమి 11 నెలల పాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యమని అన్నారు. రాష్ట్రానికి ఏం మేలు జరిగిందో ప్రజలు గమనించాలని చెప్పారు. మూడు టీవీ ఛానళ్లు, మూడు పేపర్లతో చంద్రబాబు పబ్బం గడుపుకుంటున్నారని దుయ్యబట్టారు.

# ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి భేటీ

- మొదటి పేజీ తరువాయి

భారత్ తీసుకుంటున్న ప్రతిస్పందన చర్యలు, సైనిక సన్నద్ధతపై ఈ భేటీలో ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. తాజా భద్రతా పరిస్థితి, ముఖ్యంగా పశ్చిమ సరిహద్దుల్లో సైనిక పరమైన ఏర్పాట్ల గురించి రక్షణ కార్యదర్శి ప్రధానికి వివరించినట్లు సమాచారం. ఒకేసారి బహుళ రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే వ్యూహాలు, రక్షణ సరఫరాలకు అంతరాయం కలగకుండా చూసే చర్యలపై కూడా చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గత వారం రోజులుగా ప్రధాని మోదీ త్రివిధ దళాధిపతులు, ఇతర ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

ఈ సమావేశం జరిగిన రోజే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి, పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జపాన్ రక్షణ మంత్రి జనరల్ నకతానితో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఉగ్రవాదంతో సహా ప్రాంతీయ భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్‌కు సహకరిస్తామని జపాన్ పునరుద్ఘాటించింది.

ఇదిలావుండగా, నియంత్రణ రేఖవెంబడి పాకిస్తాన్ గత 11 రోజులుగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే ఉంది. గత రాత్రి కుప్వారా, బారాముల్లా, పూంచ్, రాజౌరీ సహా పలు ప్రాంతాల్లో పాక్ దళాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడ్డాయని భారత సైన్యం పేర్కొంది.

## భారత రక్షణ శాఖ వెబ్‌సైట్లపై

# పాకిస్థాన్ హ్యాకర్ల దాడి

- మొదటి పేజీ తరువాయి

రక్షణ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్ , మనోహర్ పారికర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలిసిస్ లకు చెందిన కీలక సమాచారాన్ని హ్యాక్ చేసినట్లు 'పాకిస్తాన్ సైబర్ ఫోర్స్' అనే ఎక్స్ ఖాతా ప్రకటించింది. రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆర్మర్డ్ వెహికల్ నిగమ్ లిమిటెడ్ వెబ్‌సైట్‌పై కూడా దాడికి యత్నించినట్లు సమాచారం. దీంతో ముందు జాగ్రత్త చర్యగా ఆ వెబ్‌సైట్‌ను ఆఫ్‌లైన్‌లో ఉంచి, జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి అధికారులు పూర్తిస్థాయి ఆడిట్ నిర్వహిస్తున్నారు. పాకిస్తాన్ ప్రేరేపిత హ్యాకర్ల నుంచి మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని భావిస్తున్న సైబర్ సెక్యూరిటీ నిపుణులు నిఘా ఉంచారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులను అడ్డుకునేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలను పటిష్టం చేస్తున్నారు. ప్రస్తుతం మన దేశంలో నిలిపివేయబడిన 'పాకిస్తాన్ సైబర్ ఫోర్స్' ఖాతా గతంలో ఆర్మర్డ్ వెహికిల్ నిగమ్ లిమిటెడ్ వెబ్ పేజీ చిత్రాన్ని పోస్ట్ చేసింది. అందులో భారత ట్యాంక్ స్థానంలో పాకిస్తాన్ ట్యాంక్‌ను మార్ఫింగ్ చేసినట్లు కనిపించింది. మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్ డేటాను హ్యాక్ చేశామని, మీ భద్రత ఓ భ్రమ అని పేర్కొంటూ కొందరు రక్షణ సిబ్బంది పేర్లతో మరో పోస్ట్ చేసింది. ఐడీఎస్ఏ వెబ్‌సైట్ నుంచి 1,600 మంది యూజర్లకు చెందిన 10 జీబీకి పైగా డేటాను సేకరించినట్లు కూడా ఈ హ్యాకర్ల బృందం ప్రకటించింది.

# లిక్విడ్ రూపంలో తీసుకెళ్తున్న గంజాయి ముఠా అరెస్ట్

**చోడవరం పెన్ పవర్ మే 5.** బుచ్చెయ్యపేట గ్రామ శివారు లో గంజాయిని లిక్విడ్ రూపంలో తీసుకెలుతున్న ముఠా గుట్టురట్టు చేశారు

2.50 లీటర్ల గంజాయి లిక్విడ్ స్వాధీనంచేసుకొని ఇద్దరు

ముద్దాయిలను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు ఈ కేసుకు

సంబందించి వెనుకనున్న ముద్దాయిలు గురించి ఆరా తీస్తున్నాం అని ఎస్ఐ చెప్పారు



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | మన్యం | విజయనగరం | విశాఖపట్నం | అనకాపల్లి | అల్లూరి జిల్లా

# స్మశాన వాటికకు బోర్ నిర్మాణానికి శంకుస్థాపన.

- గ్రామస్తుల కలను నెరవేర్చిన సర్పంచ్ గోపాల్.



**చింతపల్లి పెన్ పవర్ మే 5:** లోతుగడ్డ జంక్షన్ సమీపంలోని స్మశాన వాటికకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేయనున్న బోరు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. గ్రామస్తుల దీర్ఘకాల కోరికను పరిగణనలోకి తీసుకున్న పెదబరడ గ్రామ సర్పంచ్ సమిడి గోపాల్ జిల్లా పరిషత్ నిధులను వినియోగిస్తూ ఈ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశాన వాటికల్లో పర్యావరణ పరిరక్షణకు, చెట్ల సాగుకు, శుభ్రత నిర్వహణకు నీటి సౌకర్యం ఎంతో అవసరం. గ్రామాభివృద్ధిలో భాగంగా ఇలాంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. బోరు పూర్తయిన అనంతరం త్రాగునీటి అవసరాలకే కాకుండా, చెట్ల సాగు, శుభ్రత చర్యలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ గోపాల్ పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరింత వేగంగా అమలవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సర్పంచ్ గోపాల్‌కు ధన్యవాదాలు తెలుపుతూ, శాశ్వత నీటి సమస్యకు ఈ బోరు ఉపశమనం కలిగిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తాయని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ నాగూర్, నమ్మి శ్రీను, పిండి రమణ, గొలుసు సురేష్, నక్క రామకృష్ణ తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్యామలాంబ

# అమ్మవారి పండుగలు జరగాలి..



రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి..



**కురుపాం / సాలూరు, పెన్ పవర్, మే 5 :** సాలూరులో ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు శ్యామలాంబ తల్లి అమ్మవారి పండుగలు అంగరంగ వైభవంగా జరగాలని రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. శ్యామలాంబ అమ్మవారి పండుగల నిర్వహణపై సోమవారం సాలూరు మునిసిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన సమన్వయ సమావేశంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, చైర్ పర్సన్ పి.ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ వి.అప్పల నాయుడుతో కలిసి మంత్రి సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15 ఏళ్ల తరువాత జరుగుతున్న గ్రామ దేవత శ్యామలాంబ తల్లి పండుగలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. జాతరకు సుమారు 11లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. జాతర ప్రారంభం నుంచి ముగిసే వరకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగరాదని, అందుకు అవసరమైన పటిష్ట చర్యలు చేపట్టేలా సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పండగ మూడు రోజులు ఎక్కడా విద్యుత్ అంతరాయం ఉండరాదని, ప్రభుత్వపరంగా అందించాల్సిన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అయినప్పటికీ విద్యుత్ అంతరాయం వస్తే చూస్తూ ఊరుకోబోమని మంత్రి తేల్చిచెప్పారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేలా 900 మందితో పటిష్ట బందోబస్తు, బారికేడింగు ఏర్పాట్లుచేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అలాగే పండుగల రోజుల్లో కమాండ్ కంట్రోల్ రూమ్,సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిరంతర పర్యవేక్షణ వుండాలని, ట్రాఫిక్, వాహనాల పార్కింగుకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మండల ప్రత్యేక అధికారి, ఎంపీడిఓ, తహసీల్దార్, కమిషనర్, పోలీస్ అధికారులు సమన్వయం చేసుకొని కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి, మునిసిపల్ కమిషనర్ సంయుక్తంగా 100 మంది పారిశుధ్య కార్మికులతో అన్ని ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దామని, అయినప్పటికీ పండగ దృష్ట్యా ఎక్కడైనా గుంతలు ఉంటే పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి అధికారులు గుంతలు లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విశాఖ, విజయనగరంతో పాటు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా బస్సులను నడపాలని ఆర్.టి.సి అధికారులను మంత్రి ఆదేశించారు. ఆరు రహదారుల గుండా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, వాహనాల పార్కింగ్ కు ఐదు ప్రాంతాలను గుర్తించాలని అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రానున్న సందర్భంగా తాగునీటి వసతి, మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించాలని, ముఖ్యంగా పట్టణంలోని 29 వార్డులకు 25వ తేదీ వరకు మంచి నీటి సౌకర్యానికి అంతరాయం లేకుండా చూడాలని మునిసిపల్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విడుదల చేసిన రూ. 2 కోట్ల నిధులతో మంచి నీటి ట్యాంకులు నిర్మాణాలు చేపట్టి ప్రజలకు తాగునీటిని అందించాలని స్పష్టం చేశారు. వేసవి దృష్ట్యా భక్తుల కొరకు ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటుచేసి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, చలివేంద్రాలు ఏర్పాటుచేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలకు తావులేకుండా అగ్నిమాపక అధికారులు, మత్తు పదార్ధాలు, పానియాలు విక్రయాలు వంటివి లేకుండా ఎక్సయిజ్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని అన్నారు. అధికారులకు అప్పగించిన బాధ్యత లను సక్రమంగా నిర్వహించి, పండుగలు సజావుగా జరిగేలా కృషిచేయాలని మంత్రి పిలుపు నిచ్చారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ప్రత్యేక క్యూ లైన్లు, ప్రసాదం, మజ్జిగ, పిల్లలకు పాలు, దేవాలయం అలంకరణ తదితర ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆలయ ఈఓను ఆదేశించారు.

ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక మాట్లాడుతూ శ్యామలాంబ అమ్మవారి పండుగలు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయిస్తామని అన్నారు. తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్, పారిశుధ్యం, భక్తుల కొరకు ప్రత్యేక క్యూ లైన్లు, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లను ఆయా శాఖాధికారులతో

సమావేశం ఏర్పాటుచేసి విధులు కేటాయిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో సాలూరు మునిసిపల్ చైర్ పర్సన్ పి.ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ వి.అప్పలనాయుడు, జిల్లా దేవాదాయ శాఖాధికారి ఎస్. రాజారావు, శ్యామలాంబ అమ్మవారి దేవస్థానం ఈఓ టి. రమేష్, మండల ప్రత్యేక అధికారి శివన్నరాయణ, మునిసిపల్ కమిషనర్ డి.టి.వి.కృష్ణారావు, మండల తహసీల్దార్ ఎన్.వి. రమణ, ఎంపిడీఓ జి.పార్వతి, ఎస్డిపీఓ ఎం.రాంబాబు, జిల్లా ఎక్సయిజ్ అధికారి ఎం.రవి ప్రసాద్, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ ప్రభాకరరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి బి.చంద్రశేఖర్, జిల్లా విపత్తుల స్పందన అధికారి కె.శ్రీనుబాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాలి బీభత్సంతో చంపాపుట్టు పాఠశాల రేకులు ధ్వంసం





- వేసవి సెలవులు కావటంతో తప్పిన పెను ప్రమాదం.
- పాక్షికంగా ధ్వంసమైన పాఠశాల సామాగ్రి.
- మరమ్మతు పనులు చేపడతామన్న మండల విద్యాశాఖ అధికారి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 05.** మండలంలో గల రంగబయలు పంచాయతీ, చంపాపుట్టు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో శనివారం రాత్రి తీవ్రమైన గాలి వాన బీభత్సానికి పాఠశాల పై రేకులు ఎగిరి ధ్వంసం అయ్యాయి. వేసవి సెలవులు కావటం, రాత్రి సమయంలో సంఘటన జరగడంతో పెను ప్రమాదం తప్పిందని పాఠశాల ఉపాధ్యాయుడు

కిముడు భగత్రాం పాత్రికేయులకు తెలిపారు. ఈ ఘటనలో పాఠశాల విద్యా సామగ్రి పాక్షికంగా దెబ్బతిందని, సామగ్రిని మరో ప్రదేశంలో తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ ఘటనపై మండల విద్యాశాఖ అధికారి కూడా కృష్ణమూర్తికి పాత్రికేయులు వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లి పాఠశాల మరమ్మతు పనులు చేపట్టుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాల ప్రారంభానికి ముందే ధ్వంసమైన రేకుల స్థానంలో వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# గర్భిణీ స్త్రీల ఆరోగ్య భద్రతకు కేంద్రం పెద్దపీట

**చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి జి. వెంకటరమణి.**



**చింతపల్లి పెన్ పవర్ మే 05:** గర్భిణీ స్త్రీలకు మాతృత్వ కాలంలో అవసరమైన పోషణ, ఆరోగ్య పరిరక్షణ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం ద్వారా ప్రతి అర్హత కలిగిన మహిళకు రూ.11 వేలు ఆర్థిక సహాయం అందించబడుతున్నదని చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి జి. వెంకటరమణి తెలిపారు. ఈ పథకం ద్వారా గర్భం దాల్చిన మహిళలకు మూడు విడతలుగా నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయబడతాయని ఆమె స్పష్టం చేశారు. గర్భిణీలు స్త్రీలు ఈ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆర్థిక సాయం పొందాలంటే అర్హత కలిగిన మహిళలు %ట్ప్రజూం://జూఎఎజఎ.షఎు.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా లక్షల మంది మహిళలు మాతృత్వ కాలంలో ఆర్థికంగా లబ్ధి పొందుతూ, శిశు ఆరోగ్య పరిరక్షణలో విశేష పురోగతి సాధిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేస్తారు.

# కింతల పాండురంగ ను పరామర్శించిన ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం మే 05 పెన్ పవర్ :** గుమ్మలక్ష్మీపురం గ్రామనికి చెందిన కింతల పాండురంగ కు యాక్సిడెంట్ అయిందని విషయం తెలుసుకొని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి వారి ఇంటికి వెళ్లి వారి యొక్క ఆరోగ్యం గురించి తెలుసుకొని. అలాగే జాగ్రత్తగా ఉండాలని, తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం మండల నాయకులు మరియు కార్యకర్తలు పాలుగోన్నారు.

## మర్రి కామయ్య 69వ వర్ధంతి ఘనంగా నిర్వహణ



**స్టాఫ్ రిపోర్టర్,గూడెం కొత్తవీధి పెన్ పవర్,మే 5:**అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం, డౌనూరు గ్రామపంచాయతీ తులబడి గడ్డ గ్రామంలో గౌరవనీయులు, కీర్తిశేషులు, స్వాతంత్ర్య సమరయోధులు మర్రి కామయ్య 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మర్రి కామయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయన సేవలను స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మర్రి కామయ్య ఆదిమాజాతుల సేవా సంఘం అధ్యక్షులు పి. చిట్టిబాబు, ఉపాధ్యక్షులు సిహెచ్. అశోక్, కె. జగన్, కె. బాలయ్య, కె. గోపి, పి. కృష్ణ, పి. రామయ్య, గ్రామ పెద్ద టి. చిట్టిబాబు మరియు అనేక గ్రామస్తులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ, "మర్రి కామయ్య ముఠాదారి వ్యవస్థకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరి నిర్మూలనకు పాటుపడి, అటవీ హక్కుల పరిరక్షణ, విద్య, వైద్యం లాంటివి ప్రజలకు చేరువ చేయాలనే ఆశయంతో జీవితాంతం కృషి చేశారు. ఆయన సేవలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి" అని అన్నారు.


అలాగే ఉపాధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ, "ఆదివాసులకు రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులపై యువత పూర్తి అవగాహన కలిగి ఉండాలి. భారత రాజ్యాంగ అమలుకు ప్రతి యువతి, యువకుడు కృషి చేయాలి. మన హక్కులు తెలుసుకున్నప్పుడే ప్రభుత్వాన్ని ప్రశ్నించే స్థాయికి మనం ఎదగగలము" అని పిలుపునిచ్చారు.

## వెర్రిగెడ్డ రిజర్వాయర్ పనులను ప్రారంభించిన టిడిపి మండల అధ్యక్షులు నందిపల్లి.....



**నాతవరం,పెన్ పవర్ (మే 05):** మండలంలో గల వై.డి.పేట పంచాయతీ మర్రిపాలెం గ్రామంలో గల వెర్రిగెడ్డ రిజర్వాయర్ వద్ద పూడికతీత మరియు జంగిల్ క్లియరెన్స్ పనులకు సోమవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.రిజర్వాయర్లు అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా జంగిల్ క్లియరెన్స్, పూడికతీతలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చెరువు చైర్మన్ రంభ సత్యనారాయణ, రిజర్వాయర్ చైర్మన్ అల్లు స్వామి నాయుడు,పెట్ల జ్యోతి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంభానికి బీమా సొమ్ము అందజేత



**గాజువాక: పెన్ పవర్,మే05:**మహావిశాఖ నగరపాలక సంస్థ 85వ వార్డు పినమడక కొత్తూరు గ్రామానికి చెందినటువంటి బొబ్బరి కనకారావు ప్రమాదవశాత్తు మరణించడం కుటుంబానికి విషాదాన్నే మిగిల్చింది. తెలుగుదేశం పార్టీ క్రియాశీల కార్యకర్తగా 100 రూపాయల కట్టి సభ్యత్వం తీసుకోవడం వలన నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో లోకేష్ బాబు సహకారంతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఐదు లక్షల రూపాయల బీమా వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యకర్తలను వారి కుటుంబాలను కష్టాలలో ఆదుకొనే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని,కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ద్వేయమని వారికి ఎప్పుడూ అండగా పార్టీ నిలబడతదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాజువాక సమన్వయకర్త ప్రసాదల శ్రీనివాస్ , 85వ వార్డ్ అధ్యక్షుడు కర్రి దశేంద్ర , సీనియర్ నాయకుడు కరణం సత్యారావు , బలిరెడ్డి సత్యనారాయణప్రధాన కార్యదర్శి విందుల రాజు, యూనిట్ ఇంచార్జ్ అండిబోయిన మంగరాజు, భూత్ ఇంచార్జ్ కడవల రమణ, డొక్కా రమేష్ , గొల్లవిల్లి నూకరాజు, కొర్రాయి జగదీష్, పొన్నగంటి వెంకటరమణ, గురుమూర్తి, మొల్లికోటి,ముచ్చురాజు,కోమటి కనకరాజు, జర్రిపోతుల సంజీవరావు, చందు, అచ్యుత్, కసిపల్లి శ్రీను, కొయ్య బోయన్న, తదితరులు పాల్గొన్నారు.

# సుందరకోటలో లేటరైట్ లీజులు రద్దుచేయాలి

-సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె.లోకనాథం

**నర్సీపట్నం, పెన్ పవర్ (మే 05) :**పీసా, 1/70 చట్టం నిబంధనలు ఉల్లంఘించి, పర్యావరణానికి నష్టం కలిగించే లేటరైట్ తవ్వకాల లీజులు రద్దు చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకనాథం డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజన చట్టాలను ఉల్లంఘించి తవ్వకాలు చేపడుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలన్నారు. నాతవరం మండలం, సుందరకొట పంచాయితీ నాగులకొండలో (బమిడికలోద్దు )తవ్వకాలు చేపడుతున్న ప్రాంతాన్ని ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ లేటరైట్ తవ్వకాలను ఆపించాలన్నారు. లేటరైట్ తవ్వకాలను గత ప్రభుత్వంలో వ్యతిరేకించిన కూటమి నాయకులు ఇప్పుడు తవ్వకాలు చేయించడం దుర్మార్గమన్నారు. గ్రామ సభ ఆమోదం లేకుండా తవ్వుతున్న 121 హెక్టార్ల అనుమతులు రద్దుచేయాలన్నారు. కూటమి నాయకులు, మైనింగ్ మాఫియా కలిసి లేటరైట్ తవ్వుతున్నారని తెలిపారు. జీడీ, మామిడి, వరి ఇతర ఆహార పంటలు దెబ్బతినడంతో గిరిజనులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. వృక్ష, ఔషధ సంపద నాశనం చేస్తున్నారని తెలిపారు. గిరిజనులకు అన్యాయం చేసే లేటరైట్ తవ్వకాలను రద్దుచేయకపోతే పోరాటాలతో అడ్డుకుంటామన్నారు. కనీస సౌకర్యాల్లేని గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా,



ఆదివాసీ వనరులను కొల్లగొట్టేలా చట్టాలను ప్రభుత్వం సవరిస్తోందని అన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ గిరిజనులు కాపాడుకుంటూ వస్తున్న అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వం అప్పగిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాజు, సీనియర్ నాయకులు త్రిమూర్తులు రెడ్డి, రాజవొమ్మంగి సిపిఎం మండల కార్యదర్శి సూరిబాబు, ప్రజానాట్యమండలి నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయంపై శ్రద్ధ చూపాలి



**వంగర పెన్ పవర్ మే 5:**వంగర స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో సోమవారం మరువాడ ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్ ఆర్నెక పల్లిసింహాద్రి నాయుడు.ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో పండించిన కూరగాయలును. స్టాల్ గా ఏర్పాటు చేసి కూరగాయలను విక్రయించారు.ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ రైతులు రసాయనతో కూడినటువంటి ఎరువులు వాడకం తగ్గించాలని. ప్రకృతి వ్యవసాయంపై రైతుల శ్రద్ధ చూపాలని ప్రకృతి వ్యవసాయంపై పండించిన పంటలు మనకు ఆరోగ్యకరమైన వని ఆయన అన్నారు. విరితో పాటుగా సి ఆర్ పి వేమిరెడ్డి పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయ ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**అరకులోయ పెన్ పవర్ 5:**ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీ.డబ్ల్యూ.జేఎఫ్) అల్లూరి జిల్లా అధ్యక్షులు పిడి చక్రవర్తి, జిల్లా ఉపాధ్యక్షులు మద్ది వెంకటరమణ( వెంకీ),జిల్లా కార్యదర్శి షేక్ రహీం తుల్లా, ట్రెజరీ సునీల్ కుమార్ సమక్షంలో అరకులోయ మండల నూతన కార్యవర్గం మండల కేంద్రంలోని బోసుబెడ్డ స్ప్రింగ్ రిసార్ట్స్ లో ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో అరకులోయ మండలం యూనియన్ అధ్యక్షులు భీమిడి త్రినాథ్,ఉపాధ్యక్షులు కిల్లో శామ్యూల్, ప్రధాన కార్యదర్శి కె సింహాచలం, డేవిడ్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు పిడి చక్రవర్తి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడాలని ఆయన కోరారు.జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. నూతన మండల అధ్యక్షులు బిమిడి త్రినాథ్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో యూనియన్ బలోపేతం కొరకు నా వంతు కృషి చేస్తానని నూతన కార్యవర్గ సభ్యులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి హెచ్ బి.రాము నాయుడు, ట్రెజరీ కోర్ర సింహాద్రి, సహాయ ట్రెజరర్ ఎస్ సన్యాసి, కమిటీ సభ్యులు ఎం రాంప్రసాద్ బి భీమన్న జన్ని రాంబాబు, సాకేరి రాంబాబు, ఎస్ సంజీవ్, పి కోగేశ్వరరావు, బుజ్జిబాబు, పి మోహన్, బోస్, నీలకంఠం, పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల పంపిణీ

అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి పంచాయతీలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట నేతృత్వంలో జీకే వీధి, పూజరిపాకలు, సంస్థ వీధి, గుమ్మల్ల గొంది, పాత వీధి, అర్ధర వీధి,బోనంగిపల్లి, గొందిపల్లి, కొత్తగూడెం అగ్రహారం నీలవరం గ్రామాల నుంచి జనసేన నాయకులకు వీర మహిళలకు క్రియాశీలక సభ్యత్వాల ఐడి కార్డులను అందించారు.ఈ సందర్భంగా గొర్లె వీర వెంకట్ మాట్లాడుతూ, "జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం పొందడం ద్వారా పార్టీ కార్యకర్తలకు అధికారిక గుర్తింపు లభిస్తుంది. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం, శిక్షణ కార్యక్రమాలు, ప్రత్యేక సమావేశాల్లో ప్రాధాన్యత కలిగే అవకాశం ఉంటుంది. గ్రామ స్థాయిలో నుంచి రాష్ట్ర స్థాయికి ఎదగడానికి ఇది మంచి అవకాశంగా మారుతుంది" అని పేర్కొన్నారు. అలాగే క్రియాశీలక సభ్యత్వాలు పొందిన వారికి బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి సభ్యత్వాల ద్వారా పార్టీ బలోపేతానికి, ప్రజలలో పార్టీకి ఉన్న మద్దతును పటిష్టంగా అర్థం చేసుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జి.పరమేష్ పలువురు పార్టీ కార్యకర్తలు, మహిళా శక్తి సభ్యులు, యువ నాయకులు పాల్గొన్నారు. గ్రామాల్లో పార్టీకి ఉన్న మద్దతును మరింత బలోపేతం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సాహకంగా ఉంటాయని వారు తెలిపారు.

## గోగాడ పాలవెల్లి మరణం వెలమ సంఘానికి తీరని లోటు

**గాజువాక : పెన్ పవర్, మే05:**పారిశ్రామిక ప్రాంతం వెలమ సంఘం కార్య నిర్వాహక అధ్యక్షుడు , జీవీఎంసీ ఉద్యోగి అయిన గోగాడ పాలవెల్లి మే 04 తేదీ చారధాం యాత్ర ప్రయాణంలో అనారోగ్య కారణం వలన మరణించిన సంఘటన విధితమే.వారి కుటుంబ సభ్యులకు వెలమ సంఘం తరఫున సభ్యులందరూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రకటనలో తెలియజేశారు. .వారి పార్థివ దేహం మే 05 తేది రాత్రి 9 గంటలకు ఎయిర్ పోర్టుకు చేరుకుంటుందని , మే 06 తేదీన ఉదయం 6:30 గంటల నుండి వారి స్వగృహం రాజీవ్ నగర్ నుండి వారి అంత్యక్రియలు ప్రారంభమవుతాయి అని వెలమ సంఘం సభ్యులు అందరూ పాల్గొనాలని కోరారు.



## మహిళలకు ఉచిత టైలరింగ్ తరగతులు





**గాజువాక:పెన్ పవర్,మే05:**మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.గాజువాక 66 వ వార్డు,కైలాస్ నగర్ సామాజిక భవనంలో ఏపీ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో రాణించేలా అన్ని జిల్లాల్లో ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఇందులో శిక్షణ పొందిన అనంతరం గుర్తింపు పత్రంతో పాటు అపెరల్ పార్క్ లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శేషాద్రి,నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్ మహ్మద్ రఫీ,నాయకులు వాసు,అనంత్,ఆఫీజ్,పవన్,,తారకేశ్,సరోజిని,రాంబాయి,లత, లలిత,శివ,భాషా,హుస్సేన్,వినాయక హౌస్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసీపీ హయంలోనే జిఓ నెం 3 తూట్లు

కూటమి నాయకులు బోండ్ల చిరంజీవి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 5:** గిరిజన ఉపాధ్యాయ నియామకాల కోసం 1986లో తీసుకొచ్చిన జీవో నెంబర్ 275ను, మరియు తరువాత ఆ జిఓ బలపడేందుకు ఉపయోగించిన జి.ఓ నెంబర్ 3 రద్దు, వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గిరిజన నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని కూటమి నేత బోండ్ల చిరంజీవి మండిపడ్డారు. 2000లో హైకోర్టు గిరిజన ప్రాంతాల్లో 100% రిజర్వేషన్లకు మద్దతుగా తీర్పు ఇచ్చినా, వైసీపీ ప్రభుత్వం కోర్టుల తీర్పులను సైతం విస్మరించి, రాజకీయ ప్రయోజనాల కోసం జిఓ రద్దు చేసిందని విమర్శించారు.

డీఎస్సీ పరీక్షల సమయానికి జి.ఒ అమల్లో లేకపోవడం బాధాకరమని, అనగా వైసీపీ ప్రభుత్వ వైఖరే దీని వెనుక ఉన్నదని ఆయన ఆరోపించారు. గిరిజన ప్రాంతానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు శాసనసభకు వెళ్లి ప్రశ్నించకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.అప్పటి ముఖ్యమంత్రి జగన్, ఉప ముఖ్యమంత్రులు షెడ్యూల్ ఏరియాల పరిరక్షణకు ఏమాత్రం కృషి చేయలేదని, సోషల్ మీడియాలో మాట్లాడటం తప్ప మరేదీ చేయలేదన్నారు.

చంద్రబాబు అరకు సభలో ఇచ్చిన హామీ ప్రకారం, జి.ఒ నెంబర్ 3 స్థానంలో ప్రత్యేక చట్టం తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని చిరంజీవి తెలిపారు. వైసీపీ నేరం చేసి నింద మాత్రం కూటమిపై వేయడం శోచనీయమన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రాభివృద్ధి.

● మజ్జి గణపతి కృష్ణ మూర్తి.

**వంగర పెన్ పవర్ మే 5,** కూటమి ప్రభుత్వం లోనే అభివృద్ధి పూర్తి స్థాయిలో జరిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సభ్యులు రాజాం టీడీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మజ్జిగ గణపతిఅన్నారు.సోమవారం వంగర లో ఆయన విలేఖర్ల తో మాట్లాడారు.కూటమి ప్రభు త్వం అధికారం చేపట్టి న తర్వాత రాష్ట్రంలో రోడ్లు అభివృద్ధి,గ్రామాల్లో సీసీ రోడ్లు,కొత్తగా డ్రైన్స్, కేజీబీవీ కాలేజీల్లో విద్యార్థులకు అవసర మైన అదనపు గదులు, లేవట్రీ లు తదితర పనులు నియోజక వర్గంలోవంగర.రాజాం, సంతకవిటి,రేగిడి మండలా ల్లోబిటిరోడ్లు తదితర అభివృద్ధి పనులు జరుగు తున్నాయని ఆయన వెల్లడించారు.ఇంకను గ్రామా ల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని వివరించా రు.వంగర కేజీ బీవీ కాలేజీలో విద్యార్థులకు రూ.17 లక్షలు నిధులతో మరుగు దొడ్ల నిర్మాణ పనులు ముమ్మరంగాజరుగుతు న్నాయని వెల్లడించారు.అభివృద్ధిలో గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, యువ నాయకులు ఐటి మరియు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కూటమి నాయకులు అహర్నిశలు కష్టపడుతున్నారని అయన అన్నారు. మౌలిక వసతులు కల్పనకు కోపం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనకు టీచర్ పోస్టులు, పోలీస్ రిక్రూట్మెంట్ తదితర వాటిని చేపడుతున్నారనిఆయన వెల్లడించారు. మండలంలో రాజాం వంగర ప్రధాన రోడ్లు లో అరసాడ నుంచిబాగింపేట వరకూ రూ.3.50 కోట్ల తో రోడ్డు పనులు జరుగుతున్నాయని ఆయన అ అన్నారు. కొత్తగా మండలంలోరూ.5.51కోట్ల ఎం ఎన్.ఆర్ఈజీఎస్ నిధులతో బీజే రోడ్ నిర్మాణ కు ప్రతిపాదనలు పంపించి నట్లు నియోజక క వర్గ బీసీ సెల్ అధ్యక్ష ప్రతినిధి లచ్చు భుక్త కృష్ణ మూర్తి,మజ్జి గణపతి వివ రించారు.మండలంలో వీవీ ఆర్ పేట నుండి పార్వతిపురం వంగర ప్రధాన రోడ్డు వరకూ బిటి రోడ్డు నిర్మాణం నకు రూ1.89 కోట్లు,బలిజిపేట రోడ్డు నుంచి.చంద్రంపేట,ఇరువాడ మీదు గా బిటి రోడ్డు నిర్మాణం రూ.1.35 కోట్లు, మద్దు వలస నుండి జగన్నాధవలస,నీలయ్య వలస వరకుతారు రోడ్డు నిర్మాణం కోసం రూ.1.80 కోట్లు,మండలంలో మద్దివలస నుంచి లక్ష్మింపేట,కొట్టిశ,కొత్తవలస, కొప్పర వరకూ బిటి రోడ్డు నిర్మాణం నకు రూ.81 లక్షలు,అంతే కాకుండా మండలంలో నీలాయ వలసనుంచి నారన్నాయుడువలస పక్క నున్న తోటపల్లి కాల్వమీదుగా బిటి రోడ్డు నిర్మాణం నకు రూ.1.52 కోట్ల రూపాయలతో అంతే కాకుండాఅరసాడ నుంచి బాగింపేట బిటి రోడ్డులో మధ్యమధ్యలో సీసీ రోడ్డు, సీసీ కల్వర్టులు తదితర నిర్మాణ పనులకు రూ.23 లక్షలలతో నిర్మాణ పనులకు ప్రతిపాదనలుఈ రోడ్లు కు సంబందించి గ్రామ పంచాయతీ ల నుండి తీర్మా నాలుతీసుకొని,వంగర మండల పరిషత్ తీర్మానంతో5.51 కోట్ల రూపాయలు తో బీటీ రోడ్ల నిర్మాణం నకుఅవసరమని జిల్లా పరిషత్ తీర్మానం తో ఈరోడ్లు కోసం నిధులు మంజూరు కోసం ప్రభుత్వం నకు పంపించినట్లుకృష్ణ మూర్తి వంగర మండల పరిషత్ కార్యాలయంలోవెల్లడించారు.



## పంచాయతీ ఆస్తుల పరిరక్షణపై మండల స్థాయిలో సమీక్ష సమావేశం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 5 :**మండలంలోని పంచాయతీ ఆస్తుల పరిరక్షణపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మే 5న గూడెం కొత్త వీధి మండల ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ, పంచాయతీ ఆస్తుల పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సచివాలయాల స్థాయిలో మే 6న ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ సమావేశానికి ఈవో పిఆర్డి పాపారావు, డిప్యూటీ తహసీల్దార్ ధుమంతి సత్యనారాయణ,మండల సర్వేయర్ శ్రీను,ఎస్ఐ అప్పలసూరి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, పీఆర్ ఏఈ కిముడు జ్యోతి బాబు తదితర అధికారులు హాజరయ్యారు. వారు సంబంధిత శాఖలకు ఏయే ఆస్తులపై బాధ్యతలు ఉన్నాయో మరియు వాటిని ఎలా పరిరక్షించాలనే అంశాలపై వీఆర్వోలు, సెక్రటరీలతో చర్చించారు.

పంచాయతీ ఆస్తుల పరిరక్షణను సమర్ధవంతంగా అమలు చేయడానికి ప్రతి శాఖ పరంగా సమన్వయం అవసరమని తెలిపారు.

## కేరళ రాష్ట్రం లో పాన్ ఇండియా జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన నాగజ్యోతి




**చోడవరం పెన్ పవర్ మే 5 :**ఈనెల మూడు నాలుగు తేదీల్లో కేరళ రాష్ట్రం ఎర్నాకులంలో పాన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ పోటీల్లో నాగజ్యోతి నాలుగు బంగారు పథకాలను కైవాసం చేసుకుంది.

ఇప్పటికే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు పొందిన ఈమె తాజాగా మరో నాలుగు బంగారు పతకాలను సాధించి రాష్ట్రానికి పేరు తెచ్చింది. అనకాపల్లి జిల్లా రావికమతం మండలం కొత్తకోటకు చెందిన కలగర్ల నాగజ్యోతి రోలుగుంట హై స్కూల్లో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. చిన్ననాటి నుంచి కూడా క్రీడలు పట్ల ఆసక్తితో అనేక పర్యాయాలు ఎన్నో అవార్డులను కైవసం చేసుకుంది. దాంట్లో భాగంగా ఈనెల మూడు నాలుగు తేదీల్లో ఎర్నాకులంలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2025 కైవసం చేసుకుంది. దీంట్లో బాగా బెంచ్ప్రాస్, స్క్వాట, డెడ్ లిఫ్ట్, విభాగంలోనూ బంగారు పతకాలు సాధించగా ఓవరాల్ ఛాంపియన్షిప్ కూడా కావాల్సిన చేసుకొని మొత్తం నాలుగు బంగారు పతకాలని స్వాధీనం చేసుకుంది. వీటిని పాన్ ఇండియా ప్రెసిడెంట్ దీప, మిస్టర్ ఇండియా టైటిల్ విన్నర్ వివిన్ షాజీ చేతుల మీదుగా అందుకున్నట్టు ఆమె తెలిపింది

ఈ సందర్భంగా సోమవారం మాట్లాడుతూ క్రీడలు పట్ల తనకున్న మక్కువతో నిరంతరం ఉద్యోగంతో పాటు క్రీడలపై కూడా ప్రాక్టీస్ చేస్తూ తనతో పాటు తన కుమార్తెను కూడా తీర్చిదిద్దడం జరిగిందని చెప్పారు. నా స్వగ్రామానికి నేను చదువు చెప్పే పాఠశాలకు నన్ను ఆదరించే నా బంధుమిత్రులకు నా తల్లిదండ్రులకు నా జిల్లాకు మన రాష్ట్రానికి పేరు తేవాలని ఆశయమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు బంధుమిత్రులు అభినందించారు.

## ఎల్.ఆర్.డి.బి సర్టిఫికెట్స్ తక్షణమే చేసుకోవాలి.



**గుమ్మలక్ష్మీపురం.మే 5 పెన్ పవర్.**మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో. తహసిల్దార్ నిమ్మక శేఖర్ సోమవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ. 0.5 సంవత్సరంలోపు పిల్లలకు ఎల్. అర్.డి.బి సర్టిఫికెట్( లేట్ రిజిస్ట్రేషన్ డేట్అఫ్ బర్త్ సర్టిఫికెట్ ) చేయించుకోవాలని. అలాగే మీసేవ లేదా గ్రామ సచివాలయంలలో నాన్ అవైలబిలిటీ సర్టిఫికెట్ కోరకు దరఖాస్తు చేసుకోవాలని. ఈ విషయంపై ప్రజలు గమనించి సద్వినియోగం చేసుకోవాలని. ఎం.ఆర్.ఓ అన్నారు.ఈ విషయంపై విఆర్ఓ తమ పరిధిలో గల గ్రామాలకు వెళ్లి పిల్లల తల్లులకు. ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అలాగే ఈకేవైసి చేయించుకోని వారు కూడా తక్షణమే గ్రామ సచివాలయాలకు వెళ్లి తప్పనిసరిగా చేయించుకోవాలని. మరియు రైతులు కూడా కౌలు రైతు కార్డులు చేయించుకోవాలని.లేదంటే ప్రభుత్వం నుంచి వచ్చే పంట నష్ట లబ్ధిలు గాని లేదా సబ్సిడీలు.ఈ కార్డు లేకపోతే వర్తించవని. కావున ఈ విషయాన్ని రైతులు గమనించి ఆర్.బి.కే కేంద్రాల్లోకి వెళ్లి కౌలు రైతు కార్డులు చేయించుకోవాలని పత్రికా ద్వారా రైతులకు ఎం.ఆర్.ఓ తెలియజేశారు. మరియు ఇల్లు పట్టా లేని వారు ఇళ్ల పట్టాలు కోసం సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని.ఆయన అన్నారు.గత ప్రభుత్వంలో నిర్మాణంలో ఉన్న గ్రామసచివాలయాలు. హెల్త్ సెంటర్లు. రైతు భరోసా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా 24 గ్రామ సచివాలయాలు మరియు 13 హెల్త్ సెంటర్లు అలాగే 23 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయయి వాటిలో సగం నిర్మాణంలో నిలిచిపోయాయి మరికొన్ని నిర్మాణం పూర్తయినా సరే బిల్స్ అవ్వక. కాంట్రాక్టర్లు అప్పగించలేదని. ఈ భవనాలను తనే స్వయంగా పరిశీలించడం జరిగిందని.ఎమ్మార్వో ఎన్.రమేష్ పత్రికా ద్వారా తెలియజేశారు.

# డిప్యూటీ సీఎం కిక్ బాక్సింగ్ కప్ పోస్టర్ ఆవిష్కరించిన

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే 5:**మే నెల 24,25, తేదీలలో విశాఖపట్నం స్వర్ణ భారతి స్టేడియం లో జరగబోయే డిప్యూటీ సీఎం కప్ ఏపీ స్టేట్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ కు సంబంధించి ట్రోపి మరియు గోడ పత్రిక ను జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ బీచ్ రోడ్డు లో గల తన కార్యాలయం లో రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు వివిధ జిల్లాల నుండి వచ్చిన కిక్ బాక్సింగ్ కోచ్ లు మరియు క్రీడాకారులు సమక్షంలో ఆవిష్కరించారు, ఈ సందర్భంగా తమ్మి రెడ్డి శివ శంకర్ మాట్లాడుతూ, 1988 సంవత్సర%శీ% నుండి విశాఖ ప్రధాన కేంద్రంగా చేసుకొని రాష్ట్ర కిక్ బాక్సింగ్ అధ్యక్షుడు కాళ్ళ అప్పారావు అభినందనీయులని,కిక్ బాక్సింగ్ క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో పోటీలలో పాల్గొని మంచి గుర్తింపు పొందాలని. తమ్మిరెడ్డి శివశంకర్ ఆకాంక్షించారు,

ఈ సందర్భంగా రాష్ట్ర కిక్ బాక్సింగ్ అధ్యక్షుడు కాళ్ళ అప్పారావు మాట్లాడుతూ జనసేనాని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరుతో నిర్వహించబోతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ కు సంబంధించిన ట్రోపి మరియు పోస్టర్స్ ఆవిష్కరించిన తమ్మిరెడ్డి శివశంకర్ కి రాష్ట్ర అసోసియేషన్ తరుపున అభినందనలు తెలియజేసారు,

ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రతినిధులు తాసుబెల్లి శంకర్ నాయుడు, రాగతి అచ్చన్న, ఇంటి శ్యాంసన్, కే. శంకర్, కోచ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు




## ప్రభుత్వ పథకాలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మే 5:**విశాఖ తూర్పు 12వ వార్డు సంత పాలెం,సామాజిక భవనం లో

బి సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులను తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ముఖ్య అతిధిగా పాల్గొనీ శిక్షణ తరగతులు ప్రారంభించారు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ శిక్షణ సుమారు 90,రోజులు ఉంటుందని మహిళలు అందరు శ్రద్దగా నేర్చుకొని భవిష్యత్తులో మంచి టైలర్ల గా, ఎదగాలన్నారు.శిక్షణ పూర్తి ఆయన తరువాత ఉచితంగా కుట్టు మిషన్లు అందచేస్తామని అలాగే గ్రూపులు గా ఏర్పడితే, స్కూల్, హాస్టల్, విద్యార్థుల యూనిపామ్స్,కుట్టే కాంట్రాక్టు జరుగుతుందని తెలిపారు.

కార్యక్రమంలో టిడిపిరాష్ట్ర అరగనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి సన్యాసిరావు వార్డు అధ్యక్షులు గాడి సత్యం, వార్డు ఇంచార్జి,ఒమ్మి అప్పలరాజు పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు.పోలారావు.11 వార్డ్ అధ్యక్షులు ముగడ రాజారావు.భరత్.రామకృష్ణ. టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మే 5:**విశాఖ తూర్పు 12వ వార్డు సంత పాలెం,సామాజిక భవనం లో

బి సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులను తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ముఖ్య అతిధిగా పాల్గొనీ శిక్షణ తరగతులు ప్రారంభించారు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ శిక్షణ సుమారు 90,రోజులు ఉంటుందని మహిళలు అందరు శ్రద్దగా నేర్చుకొని భవిష్యత్తులో మంచి టైలర్ల గా, ఎదగాలన్నారు.శిక్షణ పూర్తి ఆయన తరువాత ఉచితంగా కుట్టు మిషన్లు అందచేస్తామని అలాగే గ్రూపులు గా ఏర్పడితే, స్కూల్, హాస్టల్, విద్యార్థుల యూనిపామ్స్,కుట్టే కాంట్రాక్టు జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో టిడిపిరాష్ట్ర అరగనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి సన్యాసిరావు వార్డు అధ్యక్షులు గాడి సత్యం, వార్డు ఇంచార్జి,ఒమ్మి అప్పలరాజు పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు.పోలారావు.11 వార్డ్ అధ్యక్షులు ముగడ రాజారావు.భరత్.రామకృష్ణ. టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 9న పార్వతీపురంలో జాబ్ మేళాలి

జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య..


**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మే 5 :** పార్వతీపురం భాస్కర్ డిగ్రీ కాలేజీలో ఈ నెల 9వ తేదీన జాబ్ మేళాను నిర్వహించ నున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, ఏదైనా డిగ్రీ చదువు కొని 18 నిండి 28 ఏళ్లు వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు మే 9వ తేదీ శుక్రవారం ఉదయం 9. 00 గం.ల నుంచి స్థానిక భాస్కర్ డిగ్రీ కాలేజీలో జరుగు జాబ్ మేళాలో పాల్గొనవచ్చని అన్నారు.ఈ జాబ్ మేళాలో 12 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలోకి తీసుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలను వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబరుతో పాటు బయో డేటా, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9.00 గం.లకు డ్రైవ్ జరుగు ప్రదేశంలో హాజరుకావాలని కోరారు. ఇతర వివరాలకు 91772 97528 ,94947 77553 నందు సంప్రదించవచ్చని ఆయన స్పష్టం చేశారు.

# జీవీఎంసీ కమిషనర్ ను నియమించాలి

- ముఖ్యమంత్రి కి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి జీవీఎంసీ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ లేఖ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే5:** చాలా కాలంగా ఖాళీగా ఉన్న గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో మున్సిపల్ కమిషనర్ పదవిని త్వరగా నియమించాలని కోరుతూ,
జీవీఎంసీ కమిషనర్ పదవి నుండి శ్రీ సంపత్ ను బదిలీ చేయడం ద్వారా వైజాగ్ జిల్లా కలెక్టర్ కు పూర్తి అదనపు బాధ్యతలు ఇస్తూ జీవీఎంసీ కమిషనర్ పదవి గత 100 రోజులుగా ఖాళీగా ఉందనే వాస్తవాన్ని నేను మీకు హృదయపూర్వకంగా
తెలియజేస్తు,జీవీఎంసీ ఆంధ్ర రాష్ట్రంలో అతిపెద్ద కార్పొరేషన్ అని మరియు కార్యనిర్వాహక అధికారిగా,కమిషనర్ జీవీఎంసీ -వివిధ విధులకు హాజరు కావాలి మరియు మున్సిపల్ కార్పొరేషన్ చట్టం ప్రకారం చట్టబద్ధమైన మరియు చట్టబద్ధం కాని బహుళ విధులను నిర్వహించాలి..


P.L.V.N.Murthy
(Peethala Murthy Yadav)
22nd Ward Corporator
Greater Visakha
Municipal Corporation
Visakhapatnam

Cell: 98480 67850
Off : 88972 44299

తేది: 05/05/2025

To
Shri Nara Chandra Babu Naidu
The Hon'ble Chief Minister
Andhra Pradesh

Dear Sir

Sub: Long time vacancy due - Post of Municipal Commissioner at Greater Visakha Municipal Corporation - Swift Appointment of the same solicited

I earnestly submit to your kind-selves the fact that the post of Commissioner, GVMC is fallen Vacant for the last 100 Days consequent on transfer of Sri Sampath IAS from the post of Commissioner GVMC leaving the District Collector, Vizag as full additional charge of the position.

As you are well aware that GVMC is the largest corporation in the state of Andhra and as an Executive Authority, the Commissioner GVMC has to attend to varied duties and perform multiple functions such as both statutory and non statutory as per Municipal Corporation Act besides maintain day to day Administration and to monitor daily sanitation, works of Civic amenities and also major project works. It is very unfortunate to keep the said post as vacant for such a long period without posting any suitable person.

The general public of Visakhapatnam are of a feeling as to why the new coalition government is running such big Municipal Corporation without the appointment of regular Commissioner and it was never the case in the history of Visakhapatnam.

They have also feel that there is no change in the State Administration even though change in the government took place. Despite of elected local body is in existence in the said corporation, the State government not appointing a regular Commissioner is considered as disrespect to all those elected local body representatives. Further it is not appropriate to keep the post of Commissioner vacant longer and such an action will tarnish the image of the government and only convey wrong.

Address: D.no: 9-5-53/2/1, Peethalavanipalem Opp:- TSR Apartments, Visakhapatnam-5300
email: murthyplvn@yahoo.com, plvnmurthyyadav@gmail.com

రోజువారీ పరిపాలనను నిర్వహించడం మరియు రోజువారీ పారిశుధ్యం, పౌర సౌకర్యాల పనులు మరియు ప్రధాన ప్రాజెక్టు పనులను పర్యవేక్షించడం వంటివి మీకు బాగా తెలుసు...
తగిన అధికారిని నియమించకుండా ఈ పదవిని చాలా కాలం పాటు ఖాళీగా ఉంచడం చాలా దురదృష్టకరమని,
విశాఖపట్నం చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా కొత్త సంకీర్ణ ప్రభుత్వం రెగ్యులర్ కమిషనర్ నియామకం లేకుండా ఇంత పెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌ను ఎందుకు నడుపుతుందో అని విశాఖపట్నం ప్రజలు భావిస్తున్నారు.
ప్రభుత్వంలో మార్పు జరిగినప్పటికీ రాష్ట్ర పరిపాలనలో ఎటువంటి మార్పు లేదని కూడా వారు భావిస్తున్నారు.
కార్పొరేషన్‌లో ఎన్నికైన స్థానిక సంస్థ ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ కమిషనర్‌ను నియమించకపోవడం ఎన్నికైన స్థానిక సంస్థల ప్రతినిధులందరినీ అగౌరవపరిచినట్లుగా పరిగణించబడుతుందని
అంతేకాకుండా కమిషనర్ పదవిని ఎక్కువ కాలం ఖాళీగా ఉంచడం సముచితం కాదు మరియు అలాంటి చర్య ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీస్తుంది మరియు తప్పును తెలియజేస్తుంది..
ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని,ముఖ్యమంత్రి దయచేసి ఈ విషయాన్ని వ్యక్తిగతంగా పరిశీలించి, జివిఎంసి కమిషనర్ పదవిని వెంటనే భర్తీ చేయాలని మరియు మున్సిపల్ కార్పొరేషన్ యొక్క రోజువారీ పరిపాలన సరైన మార్గంలో జరిగేలా మరియు కొనసాగుతున్న అన్ని సివిల్ పనులను వేగవంతం చేయడానికి మరియు పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్ట్ పనులను సకాలంలో పూర్తి చేయడానికి తగిన వ్యక్తిని జివిఎంసి కమిషనర్‌గా నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని నేను అభ్యర్థిస్తున్నాను.. అంటూ పత్రికా సమావేశంలో ఆయన వివరణ ఇచ్చారు.

# టీడిపి కార్యకర్త రామదాసు మృతి పార్టీకి తీరని లోటు





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 05.** మండలంలో గల దోడీపుట్టు పంచాయితీ తలబిరడ గ్రామంలో టిడిపి కార్యకర్త బోరంగి రామదాసు మృతి టిడిపి పార్టీకి తీరని లోటని మండల టిడిపి కార్యదర్శి కొంతేరి జగత్రాయ్, యూనిట్ ఇంచార్జ్ కొచ్చొ కామరాజు తెలిపారు. రామదాసు పార్థివ దేహాన్ని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా రామదాసు గుండె నొప్పితో బాధపడుతూ పాడేరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మరణించాడని, మృతి చెందిన రామదాసుకు భార్య, నలుగురు చిన్నపిల్లలు ఉన్నారని, కుటుంబ పెద్ద దిక్కు కోల్పోవడంతో పిల్లలు అనాధలుగా మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ కార్యకర్తగా పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించే వారని, తన కుటుంబానికి టిడిపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. రామదాసు మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రామదాసు పార్థివ దేహాన్ని వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అల్లంగి త్రినాథ్, కిరసాని లైకొన్, జుర్లోయి జయరాం, జగత్ రాయ్, కిరసాని కొములు, వంతాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనివ్వాలి..






- పిజిఆర్ఎస్ కు 98 వినతులు..
- జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత...

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే 5 :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీల పరిష్కారమే ధ్యేయంగా జిల్లా అధికారులు పనిచేయాలని జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని, పరిష్కారంలో అర్జీలు రీఓపెన్ కారాదని అధికారులను కోరారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ డా. పి.ధర్మచంద్రా రెడ్డి భాగస్వామ్యమై 98 మంది అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు.
ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని, నాణ్యత గల ఎండార్స్ మెంట్ అందజేయాలని తెలిపారు. కాగా సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వాటిలో కొన్ని వినతుల వివరాలు ఇలా ఉన్నాయి.
పార్వతీపురం పట్టణంలోని 14వ వార్డు నందు బైపాస్ కాలనీ వీధి కాలువలో మురికి నీరు నిల్వ ఉండిపోతుందని, తద్వారా చెడువాసన, దోమలు, విష సర్పాలు వస్తున్నాయని, కావున తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వై.కృష్ణారావు, కాలనీవాసులు దరఖాస్తు అందజేశారు.
గొట్ట మంగళాపురం గ్రామం సంకిలి బ్రిడ్జికి దగ్గరలో ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని, కావున ఆక్రమణ దారులపై పూర్తి దర్యాప్తు జరిపించి తగు చర్యలు తీసుకోవాలని మజ్జి పారినాయుడు వినతి పత్రాన్ని ఇచ్చారు.
సాలూరు మండలం మదజ్జుల పేట గ్రామంలో లో ఓల్టేజ్ సమస్యతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, కావున తమ గ్రామంలో హై ఓల్టేజ్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ గొర్ల భానోజీ రావు అర్జీని అందజేశారు.
కురుపాం మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన పి.మజ్జయ్య దరఖాస్తును ఇస్తూ ఉపాధిహామీ పథకంలో పని కల్పించాలని కోరారు.కురుపాం మండలం ఉదయపురం గ్రామానికి చెందిన ఎం. మిన్నారావు తన సాగు చేసుకుంటున్న భూమికి ప్రభుత్వం వారు భూపట్టాను మంజూరు చేయాలని కోరారు.
కొమరాడ మండలం విక్రంపురం గ్రామానికి చెందిన డి.నారాయణరావు తన భూమి వేరే వారి పేరు మీద తప్పుగా ఆన్ లైన్ నందు నమోదైందని, కావున దాన్ని సరిచేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు.
సీతానగరం మండలం రంగంపేట గ్రామానికి చెందిన ఆర్.నారాయణ రావు గ్రామంలో గ్రీన్ అంబాసిడర్ గా పనిచేయుచున్నానని, ఒక సంవత్సరం నుండి జీత భత్యం అందడం లేదని, కావున ప్రభుత్వం వారు జీతభత్యం మంజూరు చేయాలని అర్జీని అందజేశారు.
పాచిపెంట మండలం బడ్నాయిక్ వలస గ్రామానికి చెందిన ఎ.పైడమ్మ తన భూమి ఆక్రమణకు గురైందని, కావున ఆక్రమణ దారుల నుంచి తన భూమిని ఇప్పించాలని దరఖాస్తు సమర్పించారు.
ఈ కార్యక్రమంలో వెలుగు, ఐసీడిఎస్ పీడీలు వై. సత్యంనాయుడు,డా.టి.కనక దుర్గ, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డా. టి.జగన్మోహనరావు, జిల్లా బిసీ సంక్షేమ అధికారి ఇ.అప్పన్న, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హడావిడిలో మీరు చేతులు కడుక్కోవడం లేదా? అయితే రోగాలు దరిచేరినట్టే!

ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించిన డాక్టర్ జగన్మోహన్



**కురుపాం /గరుగుబిల్లి, పెన్ పవర్, మే -5:** వ్యాధుల వ్యాప్తిని నిరోధించడంలో,ప్రజారోగ్యాన్ని సంరక్షించడంలో చేతుల పరిశు భ్రత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా ఉల్లిభద్ర గ్రామంలో వైద్య బృందంతో కలిసి సోమవారం అవగాహన కార్యక్రమ%శీ% చేపట్టారు.చేతుల శుభ్రత ప్రాముఖ్యత పై అవగాహన కల్పించి,చేతులు కడిగే పద్ధతులను స్వయంగా చేసి చూపిస్తూ అక్కడ ప్రజలచే చేయించారు.కార్యక్రమంలో డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ రోజు వారీ పనులతో బిజీగా ఉంటున్న ప్రస్తుత జీవన విధానంలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించడం అవసరమని,అందుకు చేతుల పరిశుభ్రత ప్రధానమని తెలిపారు.చేతులు చూడటానికి శుభ్రంగా ఉన్నప్పటికీ కంటికి కనబడని క్రిములు ఉంటాయని,అవి మనల్ని అనారోగ్యానికి గురిచేస్తాయన్నారు.చేతులను సబ్బుతో కడిగేటప్పుడు ఖచ్చితంగా హ్యాండ్ వాష్ పద్ధతులను అవలంబించాలని,అప్పుడే రోగకారక క్రిములు నశిస్తాయన్నారు. ముఖ్యంగా వంటచేసే ముందు,ఆహారం తినే ముందు,కాలకృత్యాల అనంతరం చేతులు కడుక్కోవడం తప్పనిసరి అని అన్నారు.పిల్లలను ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. దగ్గు,తుమ్ము వచ్చేటప్పుడు చేతులను అడ్డు పెట్టారాదని,రుమాలు లేదా మోచేతిని అడ్డం పెట్టుకోవాలన్నారు.కరచాలనం ద్వారా రోగకారక క్రిములు ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఎస్.సంతోష్ కుమార్, ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు,వైద్య సిబ్బంది మాలతి,ఆశ కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పై దృష్టి సారించండి...!

- పాలకవర్గ సమావేశాలు లేవు
- బడ్జెట్ సమావేశము జరగలేదు
- తాగునీటి సరఫరా అంతంత మాత్రమే..
- చెత్త నుండి సంపద తయారీ ఊసే లేదు ...
- జిల్లా రెవెన్యూ అధికారితో కాంగ్రెస్ పార్టీ నాయకులు...



**కురుపాం / పార్వతీపురం: పెన్ పవర్, మే -5:** పార్వతీపురం మున్సిపాలిటీ పాలనపై దృష్టి సారించాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే. హేమలతతో కాంగ్రెస్ పార్టీ ఓ బి సి పార్వతిపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు పార్వతీపురం మున్సిపాలిటీ పరిపాలనపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశాలు నిర్వహించలేదన్నారు. అలాగే బడ్జెట్ సమావేశం కూడా నిర్వహించలేదన్నారు. దీంతో పార్వతీపురం మున్సిపాలిటీలో ఆర్థికపరమైన అభివృద్ధి పనులకు ఆటంకం కలిగే అవకాశం ఉందన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ల మధ్య సమన్వయ లోపం ఉన్నట్లు ఇటీవల పత్రికల్లో వార్తలు ప్రచురితమయ్యాయన్నారు. వారిద్దరి మధ్య సమన్వయ కూడా మున్సిపల్ పాలనకు ఇబ్బందిగా ఉంటుందన్నారు. అలాగే మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా వారానికి ఒకరోజు కుళాయిలు రావడం జరుగుతుందన్నారు. దీనివలన ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. పార్వతీపురం మున్సిపాలిటీలో వేసవి తీవ్రంగా ఉందన్నారు. అలాగే పార్వతీపురం మున్సిపాలిటీలో చెత్త నుండి సంపద తయారీ జరగటం లేదు అన్నారు. చెత్త సాగ్రిగేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తదితర కార్యక్రమాలు జరగటం లేదన్నారు. కాబట్టి అవన్నీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపాలిటీలో పాలన సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు. దానికి స్పందించిన జిల్లా రెవెన్యూ అధికారి కే. హేమలత తగు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లను ఆదేశించారు.

# అనువంశిక వైద్య శాల ప్రారంభం.



**మండపేట. పెన్ పవర్. మే 5 :** అనుభవం కలిగిన అనువంశిక వైద్యులచే బాబా మూల వైద్యులు ఆసుపత్రి ప్రారంభించడం అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పేర్కొన్నారు. మండపేట పట్టణంలో కృష్ణ థియేటర్ ప్రక్కన ఆదివారం నూతనంగా ఏర్పాటుచేసిన బాబా మూలవ్యాధుల (పైల్స్) ఆసుపత్రిని ముఖ్యఅతిథిగా విచ్చేసిన దుర్గారాణి ప్రారంభించారు. చైర్ పర్సన్ రాణి మాట్లాడుతూ వంశపారంపర్యంగా మూలవ్యాధుల నివారణకు కృషిచేస్తున్నటువంటి వంశీకుడు 32 సంవత్సరాలు అనుభవం కలిగిన అనువంశిక వైద్యులు డాక్టర్ ఎం సైదా ప్రజలకు మంచి వైద్యాన్ని అందించి పెద్దలు పేరును నిలబెట్టాలన్నారు. డాక్టర్ ఎం సైదా మాట్లాడుతూ మూలశంఖ, రక్త మొలలు, అగ్ని మొలలు, భగంద్రములు వంటి వాటికి ఆపరేషన్ లేకుండా ఆయుర్వేద క్షారసూత్ర పద్ధతిలో వైద్యం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ అండ్ షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీ ఖాన్ బాబా, డాక్టర్ చిట్టిబాబు, ఎస్ కే బాబు షా, జొన్నపల్లి సత్తిబాబు, మొండి మురళి యరమాటి వెంకన్నబాబు, సాధన శివ భగవాన్, షేక్ నాగూర్, షేక్ బాబ్జి, బట్టు భోగి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన కార్యకర్తలకు సభ్యత్వ కిట్లు

జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు.





**చింతపల్లి పెన్ పవర్ మే 05:-** చింతపల్లిమండల జనసేన అధ్యక్షులు వంతల బుజ్జి బాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలకు సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రయాణ సమయంలో ఎటువంటి ప్రమాదవశాత్తూ ఆసుపత్రిలో చేరితే, వారి వైద్య ఖర్చులకు జనసేన అండగా నిలుస్తుంది. ఇందుకోసం ఇన్సూరెన్స్ పాలసీని కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు, సైనికులకు సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు. మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో జనసేన పార్టీ మరింతగా విస్తరింపజేసి త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, కో ఆర్డినేటర్ రాజుబాబు, యూత్ అధ్యక్షులు గాజుల శ్రీను, రమణ తదితరులు పాల్గొన్నారు.

# నిభందనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు....

ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టిన కురుపాం ఎస్. ఐ. నారాయణరావు...



**కురుపాం, పెన్ పవర్, మే -5.** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం మూలిగూడ జంక్షన్ వద్ద కురుపాం ఎస్సై నారాయణ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు.

ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి లైసెన్స్, సి బుక్ కలిగి ఉండాలన్నారు.

నిబంధనలకు వ్యతిరేకంగా వాహనదారులు ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నారాయణరావు హెచ్చరించారు.

లైసెన్స్, సి బుక్ లేకుండా వాహనాలు నడిపిన వారికి జరిమానా విధించారు.

అనంతరం వాహందారులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కేశవ, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# మిగులు ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

- మంత్రి నాదెండ్లకు వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే "బత్తుల బలరామకృష్ణ"
- రైతులకు శుభవార్త తెలిపిన మంత్రి నాదెండ్ల



**కోరుకొండ, పెన్ పవర్,మే 05 :** స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సోమవారం కాకినాడలో పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా రాజానగరం నియోజకవర్గం రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలాల పరిధిలోని గ్రామాల్లో ధాన్యం పండించిన రైతుల వద్ద నుండి ఇప్పటికే ప్రభుత్వం పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేసిందని, అలానే మిగులు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని మంత్రికి శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వినతిపత్రం అందజేశారు .రైతులు వద్దనున్న మిగులు ధాన్యం వెంటనే కొనుగోలు చేసి, అకాల వర్షాలతో ఆందోళన చెందుతున్న రైతులకు భరోసా కల్పించాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు .

వెంటనే స్పందించిన నాదెండ్ల మనోహర్ రాష్ట్రంలో వరి పండించిన రైతు వద్ద నుండి ఆఖరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, వాళ్లకు పూర్తిగా ఈ కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ఈమేరకు తక్షణమే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని భరోసా ఇవ్వడం జరిగింది.సీతానగరం మండలంలో 3260 మెట్రిక్ టన్నులు,కోరుకొండ మండలంలో 1220 మెట్రిక్ టన్నులు,రాజానగరం మండలంలో 950 మెట్రిక్ టన్నులు మిగులు ధాన్యం రైతుల వద్ద ఉందని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వినతి పత్రంలో పేర్కొన్నారు.

# సంఘజీవులం,సమాజసేవకులం మనమంతా భారతీయులం

జేఎన్టీయూకే విసి ప్రొ.సిఎస్ఆర్కె ప్రసాద్

**కాకినాడ.పెన్ పవర్ మే 5 :**స్థానిక ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ , కాకినాడ శాఖ వారిచే యూత్ రెడ్ క్రాస్ రాష్ట్రస్థాయి శిక్షణా శిబిర ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నాలుగు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సు ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా యూత్ రెడ్ క్రాస్ స్టేట్ క్యాంప్ నిర్వహించామని అన్నారు. నేర్చుకున్న విషయాలను సమాజ సేవకై వినియోగించాలని పిలుపునిచ్చారు.తదుపరి చిత్తూరు కోఆర్డినేటర్ వి చిరంజీవి క్యాంప్ రిపోర్టును తెలిపారు. ప్రత్యేక అతిధిగా విచ్చేసిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్యాంపును తమ కళాశాలలో నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ క్యాంపు ద్వారా విద్యార్థులు తెలుసుకున్న విషయాలను తమ వ్యక్తిగత, సమాజ శ్రేయస్సుకు వినియోగించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేఎన్టీయూకె విసి ప్రొ.సి ఎస్ఆర్కె ప్రసాద్ ఐఆర్సిఎస్ గొప్ప లీడర్స్ ను తయారు చేస్తుందని అన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులను చూస్తుంటే ఆనందంగా ఉందని మంచి కమ్యూనికేషన్ ఉందని అన్నారు. పూర్వీకులు ప్రకృతిని ప్రేమించారని పాడు చేయలేదని తెలిపారు. భారతీయులు సంఘ సేవకు, సమాజ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు.ఆచార్యులు కూడా మన సంస్కృతి వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు. ప్రకృతి పరిరక్షణ, సమాజ సేవలో రెడ్ క్రాస్ వాలంటీర్లు ముందు ఉండడం హర్షించదగ్గ విషయమని అన్నారు.అనంతరం వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందించారు.ఈ సందర్భంగా మాట్లాడిన వాలంటీర్స్ తమకు ఆతిథ్యం ఇచ్చిన ఆదిత్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ శిబిరానికి విచ్చేసి తమ అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులకు అందించిన శిక్షకులకు కాకినాడ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ,డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి, సెక్రటరీ కె శివకుమార్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కరుణ, ఐఆర్సిఎస్ సభ్యులు జి శివరామకృష్ణ, నోడల్ ఆఫీసర్ తేజేశ్వరరావు, కోఆర్డినేటర్లు ఎస్ దుర్గా దేవి,ఎస్ సత్యనారాయణ, ఎస్ మల్లేశ్వరరావు,వి చిరంజీవి, వి నాగరాజు వాలంటీర్లు పాల్గొన్నారు.

# రైతులను సన్మానించిన సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు



**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 5:**

ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను వేగేశ్వరపురం గ్రామంలో సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు రైతు సేవా కేంద్రంలో రైతులను సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ దేశానికి రైతే రాజు అని, రైతులను సన్మానించి, గౌరవించడం మనందరి భాద్యత అని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగాంజనేయులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, రైతులు, అగ్రికల్చర్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి-డిఆర్ఓ జే వెంకట్రావు



**కాకినాడ.పెన్ పవర్ మే 5 :**ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా వివిధ సమస్యల పరిష్కారం కోరకు ప్రజల నుండి అందిన అర్జీలపై సమగ్రమైన,సంతృప్తికరమైన పరిష్కారాలను త్వరితగతిన అందించాలని జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు.

సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాలులో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ట్రైనీ కలెక్టర్ జె.మనిషా , హౌసింగ్ పి డి ఎన్.వి వి సత్యనారాయణ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామలక్ష్మి ,సి పి ఓ త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈ డి శ్రీనివాసరావు లతో కలిసి ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు.అర్జీదారుల సమస్యలను ఆయన సావధానంగా ఆలకించి,వారీ అర్జీలపై సత్వర పరిష్కారం అందించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానంగా రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఆక్రమణల తొలగింపు, ఉపాధి కల్పన, సదరమ్ సర్టిఫికేట్ల జారీ తదితర వ్యక్తిగత సమస్యలతో పాటు, ఆయా ఆవాసాల్లో ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై ప్రజల నుండి 351 అర్జీలు అందగా వాటన్నిటినీ పిజిఆర్ఎస్ పోర్టల్ లో ఆన్ లైన్లో అప్ లోడ్ చేసి, అర్జీదారులకు రశీదులు అందజేసారు.ప్రజల నుండి అందిన ప్రతి ఆర్జీని నిర్ధిష్ట కాలపరిమితి లోపు నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారాలను అందించాలని డిఆర్ఓ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టర్ కార్యాలయ సెక్షన్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

"పిల్లి" దంపతులు



**కాకినాడ.పెన్ పవర్ మే 5 :**దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశానికి ఉందని, కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని కో ఆర్డినేటర్,మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు పేర్కొన్నారు.

వలసపాకలలోని తమ నివాసం వద్ద ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన ఇరువురి వ్యక్తుల కుటుంబాలకు రూ.10 లక్షల చెక్కులను కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి,మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కాకినాడ రూరల్, స్వామి నగర్ కు చెందిన పచ్చికూర దేవి,నడకుదురు గ్రామానికి చెందిన వనుము కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా మంజూరైన చెరో రూ.5 లక్షల రూపాయల చెక్కును ఇరువురి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని అన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక కార్యకర్తలకు విద్య, ఉద్యోగ, వైద్య సహాయం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అద్భుత పాలనకు ప్రజలు మెచ్చి ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సారథ్యంలో

2024 ఏడాది అక్టోబర్ 26న ప్రారంభమైన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రికార్డు స్థాయిలో కోటి మంది కి పైగా సభ్యత్వం తీసుకున్నారన్నారు.అలా తీసుకున్న సభ్యత్వం వలనే నేడు నియోజక వర్గంలో బాధిత కుటుంబాలకు పార్టీ ఆసరాగా నిలబడి ఒక్కొక్కరికి రూ.5లక్షలు ఆర్థిక సాయం అందించిందన్నారు. సభ్యత్వం పొందిన

కార్యకర్తలు ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు రూ.5లక్షలు , ప్రమాదవశాత్తు పాక్షికంగా దెబ్బతింటే

రూ.2లక్షలు పార్టీ ద్వారా సాయం అందుతుందన్నారు.సభ్యత్వం పొందిన

కార్యకర్తలు ఎవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందిన , గాయపడినా వారి వివరాలను తమకు గానీ కేంద్ర పార్టీ కార్యాలయం కి గానీ సమాచారం ఇవ్వాలని,తదుపరి ప్రమాదం జరిగిన 15రోజుల్లోపు సంబంధిత పత్రాలు అందిస్తే వారికి బీమా మంజూరుకి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి కొండా వినాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు జయేంద్ర బాబు,మట్టా రాము,తెలుగుదేశం పార్టీ నాయకులు యాసలపు విష్ణు,పాపారావు శ్రీను, జి శ్రీనివాసు, ముసలయ్య, దల్లి రెడ్డి రాము, నరసింహమూర్తి, సత్తిబాబు, వీరబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత ఉచిత తరగతులకు అనూహ్య స్పందన

- అధ్యక్ష ,కార్యదర్శులు రవి,అలీమ్

**కాకినాడ.పెన్ పవర్ మే 5 :**ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్వల్ప మార్కులతో తప్పిన విద్యార్థులకు తిరిగి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించే విధంగా చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎం రవి కుమార్ స్వీయ పర్యవేక్షణలో స్థానిక రోటరీ చేయూత భవన్ లో నిర్వహిస్తున్న ఉచిత తరగతులకు అనూహ్య స్పందన వస్తోందని కార్యదర్శి అలీమ్ తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు రెండు గంటల పాటు విద్యార్థులు వారు తప్పిన సబ్జెక్టులలో శిక్షణ ఇవ్వడానికి నిష్ణాతులైన ఉపాధ్యాయులుచే బోధన ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. చేయూత సంస్థలో సభ్యులుగా ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు రవిశంకర్, భాషా, అలీమ్, రవికుమార్ తదితరులు ప్రతిరోజూ నిర్వహించే తరగతులలో పాల్గొంటున్నారని అన్నారు. తమ సంస్థ ప్రభుత్వ ఉపాధ్యాయులైన సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులందరూ పదవ తరగతి తప్పకుండా ఉత్తీర్ణత సాధించి పై చదువులకు అర్హత పొందుతారన్న నమ్మకం మాకు ఉందని అలీమ్ అన్నారు. జిల్లాలో తమ సభ్యుల స్వీయ పర్యవేక్షణలో ఎక్కడికక్కడ విద్యార్థుల సౌలభ్యం కోసం తరగతులు నిర్వహిస్తూ ఉన్నామని ఆయన వివరించారు. చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలలోనూ విద్యార్థులను భాగస్వామ్యం చేయడం ద్వారా భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు దోహద పడుతుందని అలీమ్ ఈ సందర్భంగా తెలిపారు.



# గంగాలమ్మ గాబు సంబరాల్లో పాల్గొన్న మురళి రాజు

- ఘన స్వాగతం పలికిన కమిటీ సభ్యులు
- 5 వేల రూపాయల విరాళాన్ని నిర్వాహకులకు అందజేసిన ముదునూరి





**ప్రత్తిపాడు, పెన్ పవర్, మే 05 :** మండలంలోని రాచపల్లి గ్రామంలో ఒమ్మి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్న గంగాలమ్మ అమ్మవారి గాబు సంబరాల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకుడు, నరసాపురం పార్లమెంట్ పార్టీ పరిశీలకులు మరియు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు పాల్గొని గంగాలమ్మ అమ్మవారిని దర్శనం చేసుకుని కమిటీ సభ్యులకు 5000 రూపాయలు విరాళం అందజేసారు. ముందుగా కమిటీ సభ్యులు ఆయనకి ఘన స్వాగతం పలికి కండువా వేసి ఘనంగా సన్మానం చేసారు. అత్యంత వైభవంగా జరుగుతున్న గాబు సంబరాలు మురళీ కృష్ణంరాజు తిలకించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి గంగరాజు, ఒమ్మి చక్రం, ఒమ్మి సత్తిబాబు, ఒమ్మి బాబ్జి, మన్యాల అర్జునుడు, మచ్చర్ల శ్రీను, దారా నూకరాజు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, కోన బాబ్జి, పోకనాటి వెంకటేశ్వరరావు, నల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం నిత్యం కష్టపడే నాయకుడు ముదునూరి..... చింతలూరు వైస్ ప్రెసిడెంట్

- మురళి రాజుకు అభినందనల వెల్లువ



**ప్రత్తిపాడు, పెన్ పవర్, మే 04 :**నరసాపురం పార్లమెంటు పరిశీలకులుగా నియమితులైన సందర్భంగా ముదునూరి మురళీకృష్ణ రాజుని చింతలూరు వైస్ సర్పంచ్ అల్లి అప్పలరాజు, ఎంపీటీసీ మకరపు కిషోర్ ధర్మవరంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ వైపు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు సాగిస్తూ మరోవైపు పార్టీ కోసం తమదైన శైలిలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ నిత్యం కష్టపడి పని చేసే నాయకుడు మురళీ కృష్ణంరాజు అని అటువంటి వ్యక్తికి తగిన గుర్తింపుగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులుగా నియమించడం ఆనందించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లి వీరబాబు , అల్లి నాగు బాబు , అల్లి నాగు , కిరణ్ కుమార్, సతీష్ కుమార్ , దినేష్ , నాగబాబు , చక్రధర్ , కృష్ణ , నాగు , కుంచె పవన్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దాసు సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పాముల ప్రసాద్



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మే 5:**మండల నూతన దాసు సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పాముల ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సంఘ సమావేశం జీలుగుమిల్లిలో పాముల ప్రసాద్ ఇంటి వద్ద పోలుకొండ నరసింహారావు అధ్యక్షతన జరిగింది. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వరప్రసాద్ మాట్లాడుతూ తనను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. మన సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. సంఘ సభ్యుల సహకారంతో శుభ అశుభ కార్యక్రమాలను అందరం చక్కగా నిర్వహించుకుందామని తెలిపారు. ఈ నూతన కమిటీలో కార్యదర్శిగా జెట్టి రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా కోటపాటి రమేష్, ఉపాధ్యక్షులుగా పోలుకొండ నరసింహారావు, కోశాధికారిగా బట్టు లక్ష్మి తో పాటు మరో పదహారు మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంక్షేమ సంఘం ఏర్పాటుకు సహకరించిన పల్లం రవికుమార్ జంగారెడ్డిగూడెం, నేలటూరి సత్యనారాయణ ద్వారకాతిరుమల, కారం నరేష్ అచ్చన్నపాలెం వారికి నూతన సంఘం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యుల బీర రవి, గడ్డం వీరబాబు, గెడ్డం జనార్ధన్, ఉర్ల బాబి, పోలుకొండ నాగు, గెడ్డం పండు, బట్టు గోపి, కోరం చెన్నకేశవులు, భూషి మధు, చెటగోపం నరసింహ, దాస్యం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన గట్టి



**కాకినాడ.పెన్ పవర్ మే 2 :**స్థానిక సాంబమూర్తి నగర్ 8వ వార్డులో ప్రణతి టెంట్ హౌస్ అధినేత కొమ్మన సూర్యప్రకాశరావు (సురేష్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని భారతీయ జనతా పార్టీ కాకినాడ అసెంబ్లీ కన్వీనర్ మరియు బిజెపి రాష్ట్ర బిల్డింగ్ కమిటీ సభ్యులు ఇంజనీర్ గట్టి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వేసవికాలంలో ప్రజలను వడదెబ్బ బారిన పడకుండా చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఎక్కువగా మంచినీరు తీసుకోవాలని అలాగే మజ్జిగ కూడా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని తెలిపారు. అనంతరము బాటసారులకు చలివేంద్రంలో మజ్జిగ, మంచినీళ్లను పంపిణీ చేశారు. సురేష్ అందజేసిన నూతన వస్త్రాలను గట్టి చేతుల మీదుగా పంపిణీ చేశారు. సురేష్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు.భాజపా నాయకులే కాకుండా ప్రజలు దాహార్తి తీర్చడం కోసం దాతలు కూడా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా బాటసారులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య,జనసేన సీనియర్ నాయకులు దుగ్గన బాబ్జీ,జనసేన సిటీ మహిళా కార్యదర్శి దారపు శిరీషా ,సిటీ బిజెపి నాయకులు కొండేటి గంగాధర్, నూకరాజు, చిట్టిబాబు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.ద

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**కాకినాడ పెన్ పవర్ మే 5 :**కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగాజిల్లా ఎస్పీ బిందు మాదవ్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ

పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. సోమవారం జరిగిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమమునకు 66 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా తెలియచేసుకున్నారు.

ప్రజల నుండి వచ్చిన సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు.ద

# ముద్దాయిలు న్యాయ సేవాధికార సంస్థను వినియోగించుకోవచ్చు

-సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీలక్ష్మి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, మే 5:**సోమవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీలక్ష్మి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. ఆహార ప్రమాణాలు, ఇతర సదుపాయాలను పరిశీలించారు. కారాగారంలోని ఖైదీలతో, ఖైదీల కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారి తరపున ఉచితంగా వాదించేందుకు న్యాయవాదులు కావాలన్నా, బెయిల్ పిటీషన్లు, పై కోర్టుల్లో అప్పీలు వెయ్యాలన్నా, మరే ఇతర న్యాయ సహాయం కావాలన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సహకరిస్తుందని తెలిపారు. ఇందుకోసం సంస్థ నియమించిన పారా లీగల్ వాలంటీర్ల ద్వారా తమ అర్జీలను అందించాలని అన్నారు. ముద్దాయిలు, ఖైదీల గురించి పనిచేస్తున్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సేవలను వినియోగించు కోవాలన్నారు.

# అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుంది



రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్



**జగ్గంపేట, పెన్ పవర్, మే 5:** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో అకాల వర్షాలకు కల్లాల్లో తడిసిపోయిన ధాన్యాన్ని సోమవారం రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జెసి రాహుల్ మీనా, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వం అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులందరికీ అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన సూచనలతో జగ్గంపేట మండలంలో అపార నష్టం కలిగిన ప్రాంతాన్ని పరిశీలించమన్నారు. ముఖ్యంగా దళారులు వద్ద తక్కువ రేటుకే ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం మీ వద్ద ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర ఇస్తుందని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ 250 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని కోరారని అవసరం అయితే 350 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తామని మంత్రి అన్నారు. రెండు రోజులపాటు ఆగితే మీకు కనీస మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తామని సంచులు కూడా అవసరమైన మేర అందిస్తామని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు దారుణంగా విమర్శలు చేస్తున్నాయని గత ప్రభుత్వం కన్నా ఈ సంవత్సరం 11 లక్షల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యాన్ని కొనుగోలు చేశామని రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారి 11,300 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసేమని అన్నారు. తడిసిన ధాన్యంపై ప్రభుత్వ యంత్రాంగంతో సమీక్ష ఏర్పాటు చేసి దీనిపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 11.5 కోట్లతో ద్రాక్షారామంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు.

. ఉత్సాహంతో రండి- చేయూతనిస్తా



**కె గంగవరం పెన్ పవర్ మే 5:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గొప్ప శుభవార్త చెప్పారు. రామచంద్రపురం మండలం ద్రాక్షారామం గ్రామంలో రూ. 11.5 కోట్లతో 4 ఎకరాలు స్థలంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయఉన్నట్టు మంత్రి తెలిపారు. సోమవారం ఆయన రామచంద్రపురంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ( ఎం ఎస్ ఎం ఈ )ల ఏర్పాటుకు ఊతమిస్తూ కూటమి ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందన్నారు. ద్రాక్షారామం సమీపంలోని ఆదివారంపేట రోడ్డు గురుకుల పాఠశాల వద్ద ఈ పార్కు నిర్మాణం చేస్తామన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లోనూ ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2027- 28 నాటికి 15 వేల ఎమ్మెస్ ఎం ఇ యూనిట్లు నెలకొల్పే లక్ష్యమని, వీటి ద్వారా సుమారు 2 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.నిరుద్యోగ నిర్మూలన కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇండస్ట్రియల్ పార్కులకు రూపకల్పన చేసిందన్నారు.అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే- డే రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 10 నియోజకవర్గాల్లో 30 ఎమ్మెస్ ఎంఈ పార్కులకు వర్చువల్ గా శంకుస్థాపన చేసినట్టు తెలిపారు.తన సొంత నియోజకవర్గం రామచంద్రపురంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు ద్వారా అనేక మందికి ఉద్యోగ, ఉపాధి దొరుకుతుందన్నారు.తన నియోజకవర్గ పరిధిలో 40 సంవత్సరాలు లోపు,భర్తలను కోల్పోయిన వితంతువులు 160 మంది వరకూ ఉన్నారని,తొలి ప్రాధాన్యతలో వారికి అవకాశం ఇస్తామని ప్రకటించారు.రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త, ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే కూటమి ప్రభుత్వా లక్ష్యంగా ముందుకెళు తున్నామన్నారు.ఇండస్ట్రియల్ పార్కులో మహిళలు సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఉత్సాహంతో ముందుకు వస్తే అండగా ఉండి చేయూత నందిస్తామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే పార్కుకు అవసరమైన స్థలం సిద్ధంగా ఉందని, త్వరలోనే ఇండస్ట్రియల్ పార్కు సిద్ధం చేసి పరిశ్రమలు ప్రారంభించుకునేలా మౌలిక సదుపాయాల చర్యలు చేపట్టామన్నారు.ప్లగ్ అండ్ ప్లే విధానంలో మౌలిక సదుపాయాల కల్పన చేసి, పరిశ్రమల ఏర్పాటు సుగమం చేస్తామని పేర్కొన్నారు. ఏదో ఒక పరిశ్రమ పెట్టాలని ఆలోచన ఉన్నవారు ముందుకు వస్తే బ్యాంకు రుణాలు మంజూరు చేసేలా వారికి సహకరిస్తామన్నారు.ఎమ్మెస్ ఎం ఇ ఇండస్ట్రియల్ పార్కులతో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామన్నారు.రద్దీగా ప్రాంతాల్లో మహిళలకు 8 చోట్ల టీ స్టాల్ ఏర్పాటు చేసి, జీవనోపాధి పొందేలా చర్యల తీసుకున్నామన్నారు.ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు, వేలాదిమంది జీవనోపాధి పొందుతారని మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు.

# మహిళల టైలరింగ్ శిక్షణా తరగతులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**రావులపాలెం పెన్ పవర్ మే 5:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు ఆసరాగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం వినూత్న పథకాలను ప్రవేశపెడుతుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం రావులపాలెం గ్రామంలో రైతు సేవా కేంద్ర భవనంలో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు.మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టజీవులను ఐక్యం చేసిన మహానీయుడు కారల్ మార్క్స్




**పెనుమంట్ర,పెన్ పవర్,మే 05:**పెట్టుబడిదారులు సాగిస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు కష్టజీవులను ఐక్యం చేసే శాస్త్రీయమైన సిద్ధాంతాన్ని రూపకల్పన చేసిన మహనీయులు కార్ల్ మార్క్స్ అని సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు అన్నారు. కార్ల్ మార్క్స్ 207వ జయంతిని సోమవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్ వి ఎన్ శర్మ అధ్యక్షతన జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న పేదరికం, దానికి కారణమైన దోపిడీ ని నిర్మూలించే శాస్త్రీయ శ్రామిక వర్గ సిద్ధాంతం మార్క్సిజం అని అన్నారు. తొలుత కారల్ మార్క్స్ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు తోటపల్లి సత్యన్నారాయణ, తలుపురి బుల్లబ్బాయిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యులు ఎస్ వి ఎన్ శర్మ మాట్లాడుతూ తాను చూపిన మార్గంలో దోపిడీకి గురౌతోన్న ప్రజానీకాన్ని ఐఖ్యం చేసి సామాజిక, కార్మిక వర్గ సిద్ధాంతం మార్క్సిజం సిద్ధాంత అధ్యయన ప్రాముఖ్యతను విస్తృతపరచి,ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు తలుపూరి బుల్లబ్బాయి, కుసుమే జయరాజు, సీనియర్ నాయకులు బండి రంగారావు, చదలవాడ చంటిబాబు, తాళ్ళ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది,

**పెనుమంట్ర, పెన్ పవర్, మే-05:**అకాల వర్షాల వల్ల తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం రైస్ మిల్లుల ద్వారా కొనుగోలు చేస్తుందని, ఇలాంటి సమస్యలపై స్థానిక రైతుసేవ కేంద్రాలను రైతులు సంప్రదించాలని ఆచంట తహసిల్దార్ కనక రాజు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ రైస్ మిల్లులకు ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. అదనంగా పండించిన ధాన్యానికి కూడా ఎక్స్ట్రా టార్గెట్ ఇవ్వబడును తెలిపారు. ఆచంట మండలంలో ధాన్యం కొనుగోలుకు ఎలాంటి సమస్యలు లేవని తెలిపారు. ధాన్య కొనుగోలుపై సమస్యలు ఏమైనా ఉంటే మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కోరారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి.

-వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి పెన్ పవర్, మే 5:**నియోజకవర్గంలో ఇటీవల కాలంలో అకాల వర్షాలకు ఈదురు గాలులకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో అరటి, మామిడి, జీడి మామిడి వంటి పంటలు ఇటీవల కాలంలో బీభత్సమైన ఈదురు గాలులు, వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని తక్షణమే అధికార యంత్రాంగం నష్టపోయిన పంటలను పరిశీలించి నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం అందేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో రైతులు పండించిన ధాన్యానికి అప్పటి వైసిపి ప్రభుత్వం రెండు వేల రూపాయలకు ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ధాన్యాన్ని కొనుగోలు చేసే నాదుడే కరువయ్యారని, తక్షణమే రైతుకు గిట్టుబాటు ధర కల్పించి రైతు నుండి ధాన్యాన్ని కనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కౌలు రైతులు అప్పులు చేసి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం అకాల వర్షానికి పంటలు నష్టపోవడంతో అప్పులు పాలవుతున్నారని గిరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఈ సందర్భంగా గిరిబాబు డిమాండ్ చేశారు.

# మండలంలో ప్రత్యేక ఆధార్ శిబిరాలు






**వై రామవరం, పెన్ పవర్, మే 5 :** మండలంలో సున్నా నుండి ఆరు సంవత్సరములు వయసు కలిగిన బాల బాలికల కోసం ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో సోమవారం నుండి ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. మండలంలో 17 పంచాయితీలలో 1384 మంది ఆధార్ కార్డు లేకుండా ఉన్నారని, సంబంధిత వ్యక్తులు ప్రత్యేక ఆధార్ శిబిరాలలో నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. వై.రామవరం లో 96 మంది, యార్లగడ్డలో 36 మంది, పి ఎర్రగొండలో 39 మంది, చామ గడ్డలో 58 మంది, పనసల పాలెం లో 10 మంది, చవిటి దిబ్బలలో 69 మంది, దేవర మడుగులలో 30 మంది, దాలిపాడులో 56 మంది, కె ఎర్రగొండలో 83 మంది, కోటలో 37 మంది, ఎర్రం రెడ్డి పాలెం లో ముగ్గురు, చింతలపూడిలో 217 మంది, ధారగడ్డలో 58 మంది, గుర్తుతెలియలో 52 మంది, పాతకోటలో 115 మంది, కానివాడలో 239 మంది, బొడ్డగడ్డలో 186 మంది ఆధార్ కార్డు కోసం నమోదు చేయించుకోవలసి ఉందని ఎంపీడీవో తెలిపారు. అత్యధికంగా కానివాడు పంచాయతీలో 239 మంది ఆధార్ నమోదు చేయించుకోవాల్సిన ఉందని, అత్యల్పంగా ఎర్రంరెడ్డి పాలెం పంచాయితీలో ముగ్గురు మాత్రమే ఆధార్ నమోదు చేయించుకోవలసిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని ఎంపీడీవో సూచించారు.

# 11న శ్రీశారదా రామకృష్ణ సేవా సమితి ఆవిర్భావ దినోత్సవం

**సామర్లకోట, పెన్ పవర్, మే 5 :** మండల పరిధిలోని పెదబ్రహ్మదేవం గ్రామంలో ఈనెల 11వ తేదీన శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11వ తేదీ ఉదయం 5:30కు సుప్రభాత హారతి, 8.30 కు విశేషపూజ అనంతరం తీర్థప్రసాదాలు వితరణ జరుగుతుందని అన్నారు. సాయంత్రం 5 గంటలకు నిర్వహించే ఆధ్యాత్మిక సభకు రాజమహేంద్రవరం శ్రీరామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి పరిజ్ఞాయనంద మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం, సాయంత్రం 6-30కు శ్రీ రామకృష్ణ ఆరాత్రికం, రాత్రి 7 గంటలకు వందన సమర్పణ, రామకృష్ణ శరణం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్, సహాయ కార్యదర్శులు తోటకూర



సాంబశివరావు, చెవ్వాకుల సత్యనారాయణ, కోశాధికారి కమ్మిల వెంకటేశ్వరావు, నువ్వుల బాబ్జి, నువ్వుల తేలుగుంట్ల నరసింహారావు, సభ్యులు టి.వి.వి. సత్యనారాయణ, సూర్యచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే వై రామవరం పీసా ఎన్నిక



**వై రామవరం, పెన్ పవర్, మే 5:** మండల కేంద్రమైన వై. రామవరంలో మంగళవారం పీసా గ్రామసభ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

పీసా గ్రామసభ ఎన్నికల కోసం వై రామవరం లో సోమవారం సాయంత్రం మైకు ద్వారా ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఓటర్లుగా ఉన్న ప్రతి ఒక్కరూ కచ్చితంగా పీసా ఎన్నికకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం పిసా ఉపాధ్యాక్షుడు, కార్యదర్శి కోసం నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయవలసి ఉంటుందని తెలిపారు. గతంలో కోరం లేకపోవడంతో పిసా ఎన్నిక తొమ్మిది సార్లు వాయిదా పడిందని అన్నారు. అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం పీసా గ్రామసభ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు



**పెద్దాపురం, పెన్ పవర్, మే 5 :** పెద్దాపురం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా విద్యార్థులచే గ్రంథాలయంలో గల నీతి కథలు పుస్తకాలను చదివించడం, ఆంగ్లంలో సులభంగా మాట్లాడటంపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించినట్లు గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు తెలిపారు. ఉపాధ్యాయులు గుణ్ణం లక్ష్మీనారాయణ తెలుగు నామవాచకంపై విద్యార్థులకు వివరించారు. పుస్తకాలు చదవడం ద్వారా మెదడుకు పదును పెట్టొచ్చని విద్యార్థులకు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటాం

**పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్**



**పెద్దాపురం, పెన్ పవర్, మే 5 :** అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మండల పరిధిలోని జె.తిమ్మాపురం గ్రామంలో తడిసిన ధాన్యాన్ని ఆయన సోమవారం పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. తేమ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, రైతులకు దక్కాల్సిన కనీస మద్దతు ధరను అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొనుగోలు చేసిన ధాన్యం కంటే ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో అధిక మొత్తంలో ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాలోకి నగదును జమ చేయడం జరిగినట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం అందరూ రైతులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. తడిసిన ధాన్యం అంచనా వేసేందుకు వ్యవసాయ శాఖను సమాయత్తం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), మండల వ్యవసాయాధికారి కొమ్మోజు సంజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల సాగును పెంచాలి



**పెద్దాపురం, పెన్ పవర్, మే 5 :** సాగులో లేని భూములను గుర్తించి ఉద్యాన పంటల సాగుకు వినియోగించేలా గ్రామ సమన్వయ కమిటీలు కృషి చేయాలని ఎంపీడీవో డి. శ్రీలలిత పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యాన శాఖాధికారిణి నూనె సుజాత అధ్యక్షతన జరిగిన మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండలంలో ప్రభుత్వం గుర్తించిన 350 హెక్టారుల్లో ఉద్యాన పంటల సాగు చేపట్టడానికి అమలులో ఉన్న పథకాల వివరాలను తెలియజేశారు. ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సమన్వయ కమిటీల ద్వారా గ్రామాల్లో సాగులో లేని భూములను గుర్తించాలన్నారు. అలాగే వర్మీ కంపోస్ట్ ను రైతులంతా వినియోగించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సందడితో వాడపల్లి దివ్య క్షేత్రం





**ఆత్రేయపురం పెన్ పవర్ మే 5:**కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వరస్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువైన స్వయంభూ క్షేత్రానికి సోమవారం అత్యధిక సంఖ్యలోభక్తులు పోటెత్తారు. అమ్మవారి వసంతం మండపంలో అష్టోత్తర శతనామావళి నిత్య కళ్యాణం గోపూజ తదితర పూజ కార్యక్రమాలను అర్చకులు రమణీయంగా నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్ని తీర్థం స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న వకుళమాత అన్నదాన భవనం నిర్మాణానికి కొత్తపేట చెందిన తురగా సత్యనారాయణ మూర్తి ,తురగా గోపాలకృష్ణమూర్తి వారి కుటుంబ సభ్యులు రూ 1,00,005 లక్ష విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు.

# తక్షణం ధాన్యం కొనుగోలు చేయాలి.

**కామన ప్రభాకరరావు.**



**మండపేట. పెన్ పవర్. మే 5:**రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రైతుల వద్ద ఉన్న ధాన్యం ను తక్షణం కొనుగోలు చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు సోమవారం విజయవాడ లోనీ పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ ను కలసి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలోనీ రైతుల వద్ద ఉన్న ధాన్యం 20 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతూ రైతులు దగ్గర తడిసిన, పొడిగా ఉన్న ప్రతి ధాన్యపు గింజలను ప్రభుత్వమే కనీస మద్దతు ధర కు కొనుగోలు చేసి రైతు ను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# చాంబర్స్ సేవా గుణం.

# దాహార్తి తీర్చే చలి వేంద్రాలు ఏర్పాటు.



**మండపేట. పెన్ పవర్.మే 5 :**మండు వేసవి లో బాటసారులకు దాహార్తి తీర్చే వేసవి చలి వేంద్రాలను మండపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు చేసింది. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమం ద్వారా ప్రశంసలు అందుకుంది.వేసవి దృష్ట్యా మండపేట చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో మండపేట పట్టణంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన చలివేంద్రాలను సోమవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. తొలుత మండపేట ప్రియ లాడ్జి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ఎమ్మెల్యే ప్రారంభించారు. సంతమార్కెట్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రం ను మాజీ మున్సిపల్ చైర్మన్ చుంద్రు శ్రీవర ప్రకాష్, కొండపల్లి వారి రామాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రం ను యువనాయకులు వి.సాయి కుమార్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కాళ్ళకూరి గొల్లబాబు, సెక్రటరీ బొబ్బా రామకృష్ణ, టీడీపీ నాయకులు మల్లిపూడి గణేశ్వరరావు, కాళ్లకూరి శ్రీనివాస్, వాకచర్ల గుప్తా, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, తదితర్లు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడిని ఖండించిన రేపటి పౌరులు

- ప్రపంచ శాంతిని కోరుతూ మూడు మతాల చిన్నారులు ప్రత్యేక ప్రార్థనలు.





**ఆత్రేయపురం పెన్ పవర్ మే 5:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన శ్యామ్ జాదూగర్ మాయా ఈ బడి ఆధ్వర్యంలో స్థానిక అనూస్ హోమ్ లో 1929 మే 5న గాంధీజీ ర్యాలి సందర్శించి విదేశీ వస్తు బహిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా దానిని గుర్తు చేసుకుంటూ గాంధీ వచ్చిన వేళ అనే కార్యక్రమం ద్వారా చిన్నారుల ప్రపంచ శాంతి సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ముస్లిం క్రైస్తవ చిన్నారులు కాశ్మీర్లోని పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించారు. ముందుగా స్థానిక గాంధీ సెంటర్లో ఉండే గాంధీ విగ్రహానికి చిన్నారులు పుష్పాలతో ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ప్రపంచ శాంతిని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు శ్యామ్ మాట్లాడుతూ చిన్నారుల్లో దేశభక్తిని రగిలించేలా గత 30 సంవత్సరాలుగా గాంధీ వచ్చిన వేళ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఆర్యపటంలో పోలీసులు వాహన తనిఖీ



**కాజులూరు,పెన్ పవర్,మే5:** మండల పరిధిలోని ఆర్యవటం కోళ్లతూము సెంటర్ లో గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్. అదేశాలమేరకు పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు.బైక్ నడిపే ప్రతి వ్యక్తికి తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్, బండి రికార్డులు ఉండాలంటూ ఎస్సై వాహన దారులకు అవగాహన కల్పించారు.బైక్ కు సంబంధించి ఎటువంటి రికార్డు లేకపోతే బండి సీజ్ చేయడం జరుగుతుందన్నారు.డ్రైవింగ్ చేసే వ్యక్తికి తప్పని సరిగా లైసెన్స్ ఉడాలని ఆయన సూచించారు.బండికి సంబంధించి ఎటువంటి డాక్యుమెంట్స్ లేకపోయినా చలాన కట్టాల్సి ఉంటుందన్నారు.అలాగే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రిపిల్ రైడింగ్ చేయడం చట్టరీత్య నేరం అని వివరించారు.తాగి వాహనాలు నడపరాదని పేర్కొన్నారు.రహదారులపై వాహనాలు నడిపేటప్పుడు. నియమ నిబంధనలు తప్పని సరిగా ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. పౌరుల రక్షణ పోలీసుల భాధ్యత అని గుర్తు చేశారు. కావున అతివేగంగా బైక్ నడిపి ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడితే జైలుకు వెళ్లాల్సిందే అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ బైక్ దారులను హెచ్చరించారు.

# అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్థులు

**భద్రాద్రి: పెన్ పవర్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెగడ పంచాయతీలోని రాజీవ్ నగర్ కాలనీలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. గోమ్ముగూడెం పంచాయతీ ఇసుక ర్యాంపు కి రోడ్ ని నిర్మించడం కోసం నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది రేసింగ్ కాంట్రాక్టర్లు రాత్రి పగలు తేడా లేకుండా ప్రభుత్వ భూమి లో జె సి బి మిషన్స్ ధ్వారా అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో అక్రమ తోలకాలకి అడ్డుకట్ట వేసి తగు చర్యలు తీసుకోవాల్సిన సంబధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడమ్ వలన ప్రభుత్వ భూమి,గుట్టలు అక్రమార్కులు కొల్లగొట్టడటమే గాక తవ్విన గ్రావెల్ గ్రామల నుంచి టిప్పర్ల ధ్వారా రవాణా చేస్తుండటం వల్లన పచ్చని పల్లెలలోని రోడ్లు గుంతలమయం ఔతున్నయని గ్రామస్థులు వాపోతున్నారు.. ఇక ఈ తథంగం అంతా స్థానిక రెవెన్యూ అధికారుల అండదండలతో జరగడం వల్లన రేజింగ్ కాంట్రాక్టర్ రెచ్చిపోతున్నారు అని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అంతెకాకుండ వేసవిలో ప్రజలు నీటి కోసం అల్లాడుతుంటే ఇసుకసురులు మాత్రం భగీరథ పైప్ లైన్లను తవ్వకాలకు అడ్డు వస్తున్నాయని పైపులైన్లను సైతం బద్దలు కొట్టారు.. దీంతో గ్రామాల ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్నామని ఆరోపిస్తున్నారు.

## ఉపాధి హామీ పనులు వ్యవసాయంకు అనుసంధానం చెయ్యాలి

**కొడిమ్యాల, పెన్ పవర్:** పేద కూలీలకు, అణగారిన వర్గాలకు, చేతి నైపుణ్యం లేని వారికి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం రూపొందించారు. ఈ గ్రామీణ ఉపాధి హామీ పనులను వ్యవ్యసాయం కు అనుసందించాలి. మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకాన్ని 2005లో కూలీలకొరకు రూపొందించించింది. కాని పనులు సరిగా లేక పోవడంతో అక్కడక్కడా అరకొర వసతులతో పనులు చేస్తూ గుట్టలను చూసుకొని పనులు చేస్తున్నారు. దీనితో కూలీలకు సరైన వేతన చెల్లింపులు జరుగడం లేదు. అదే వ్యవసాయానికి అనుసంధానం చేసి మండలంలో ఎంతమంది కూలీలు ఉన్నారో లెక్కతీసి వారిని గ్రూపులుగా చేసి ఏ రైతుకు ఎంతమంది కూలీలు అవసరమున్నారో చెపితే అరైతు తో కూలీలను అప్పజెప్పి పంపియ్యాలి దీనికి రైతును కూడ బాధ్యత ఉండేలా భాగస్వామ్యం చేసి వారినుండి ధరఖాస్తు స్వీకరించాలి. దీనితో రైతు కు పూర్తి పనిదినాలు కల్పించవచ్చు. ఇప్పటి కె ఉపాధి హామీ పథకం నీరు కారిపోతుంది. కూలీలకు పనులు లేక అక్కడక్కడా తవ్వుతూ క్యూబిక్ మీటర్లు లెక్కచేసి డబ్బులు తీసుకుంటున్నారు. పనులు రికార్డులకే పరిమితమవుతున్నాయి. 100రోజుల పని దినాలనుండి 150రోజుల పని దినాలకు పెంచాలని కూలీలనుండి డిమాండ్ పెరుగుతుంది. గతంలో 180వరకు వేతనం ఉంటే కూలీలకు 120వేతనం అందుతుండేది. ఇప్పుడు 307రూపాయలు వస్తే కూలీలకు 280అందుతుంది.

ఉపాధి కూలీలకు పని నిదినాలు పెంచి 400రూపాయలు వేతనం ఇయ్యాలని డిమాండ్ కూలిలనుండి పెరుగుతుంది.

## సంక్షేమ పథకాలపై భారీ సభ

**మిర్యాలగూడ: పెన్ పవర్:** కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం లోని స్థానిక క్యాంపు గ్రౌండ్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )ఆధ్వర్యంలో కాంగ్రెస్ సంక్షేమ పథకాలపై ప్రచార సంబరాలు పేరిట భారీ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఈ కార్యక్రమం లో సినీ, జానపద గాయని మంగ్లీ తనపాటలద్వారా ఊర్రుతలుగించింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజలు కేరింతలు కొట్టారు. ఇదే వేదికగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఆయన సతీమణి మాధవి, కుమారులు ప్రసన్న కుమార్ రెడ్డి,ఈశ్వర్ గణేష్ రెడ్డి లు పాల్గొన్నారు. బుల్లితెర నటులు డ్యాన్స్ లతో అలరించారు.

## పీఓకే నుంచే ఆపరేషన్స్...

**శ్రీనగర్, మే 3, పెన్ పవర్:** పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో లష్కరే తోయిబా (ఎల్ఇటి) ఉగ్రవాద శిక్షణా శిబిరం ఉనికిని వెల్లడిస్తున్న శాటిలైట్ ఫొటోలను భారత నిఘా సంస్థల చేతికి అందాయి. ఏప్రిల్ 22న 26 మంది ప్రాణాలను బలిగొన్న ఘోరమైన పహల్గామ్ ఉగ్రవాద దాడిలో లష్కరే తోయిబా పాత్రపై అనుమానాలు తలెత్తుతున్నాయి. 'జంగల్ మంగళ్ క్యాంప్' అని పిలువబడే ఈ శిక్షణా కేంద్రం పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని మన్సెహ్రా జిల్లాలోని అటార్ సిసా అనే పట్టణంలో ఉంది. నిఘా వర్గాల ప్రకారం.. ఈ శిబిరం చాలా కాలంగా ఎల్ఇటి ఉగ్రవాదులకు కీలక శిక్షణా కేంద్రంగా పనిచేస్తోంది. ఈ శిబిరంలో నివాస ప్రాంతం, మసీదు, అతిథి సమావేశ మందిరాలు, విదేశీ ఉగ్రవాదుల కోసం శిక్షణా మైదానం ఉన్నాయి. శాటిలైట్ ఫొటోలో ఈ శిబిరానికి సమీపంలో ఒక సైనిక భవనం కూడా కనిపిస్తుంది. అంటే ఆ ఉగ్ర శిబిరానికి పాకిస్తాన్ సైన్యం రక్షణగా ఉన్న విషయాన్ని అర్థం చేసుకోవచ్చు. ఈ శిబిరంలో ఒక పెద్ద గ్రౌండ్‌లో ఆయుధ శిక్షణ, భౌతిక కసరత్తుల కోసం ఉపయోగిస్తున్నారని అధికారులు భావిస్తున్నారు. ఈ శిబిరంపై భారత భద్రతా సంస్థలు, నిఘా సంస్థలు నిరంతరం నిఘా ఉంచాయి. ఈ శిబిరాన్ని భారత భూభాగంలోకి ఉగ్రవాదులను పంపేందుకు ఏర్పాటు చేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. లష్కరే కమాండర్లు, పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ మధ్య ఉన్నత స్థాయి సమావేశాలు తరచుగా క్యాంప్ కాంప్లెక్స్‌లోని ఫాగ్లా బీఆర్ ప్రదేశంలో జరుగుతాయని వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ అప్పుడప్పుడు ఇటువంటి సమావేశాలకు హాజరవుతున్నట్లు సమాచారం. ఈ ఫొటోలు బయటికి రావడంతో భారత్–పాకిస్తాన్ సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి. ఈ ఫొటోలు రావడంతో భారత్ పీఓకేపై నిఘాను ముమ్మరం చేసింది. పాకిస్తాన్ ఉగ్రవాదానికి ఇస్తున్న మద్దతును గుర్తించి, పాక్‌కు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్య తీసుకోవాలని అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చింది భారత్.

## వరస భేటీలు..యుద్ధ మేఘాలు

**శ్రీనగర్, మే 3, పెన్ పవర్:** వినిపిస్తోందా పాకిస్తాన్. ఇది మోదీ లేటెస్ట్ వార్నింగ్. ఆయన చెప్పారంటే చేస్తారంతే.. సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాకిస్తాన్‌కు సూటిగా మోదీ వార్నింగ్ ఇచ్చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునే సమయం ఆసన్నమైందా? రివెంజ్ యాక్షన్ ప్లాన్ రెడీ అయిందా? ఈ నెల 9న జరగనున్న రష్యా విక్టరీ పరేడ్‌కు మోదీ, రాజ్‌నాథ్ సహా భారత్ అగ్ర నేతలు ఎవ్వరూ వెళ్లడం లేదు. రష్యా టూర్ రద్దు చేసుకుని మరీ మోదీ అదే కసరత్తులో ఉన్నారా? భద్రత, యాక్షన్ ప్లాన్‌పై మోదీ, రాజ్‌నాథ్ నేరుగా సమీక్షించడాన్ని ఎలా చూడాలి. ఇక త్రివిధ దళాల అధిపతులతో కీలక సమావేశాలు పూర్తయ్యాయి. దేశవిదేశాలతో దౌత్యపరమైన సంప్రదింపులు పూర్తయ్యాయి. ఈ నెల 9లోపు పాకిస్తాన్‌పై సైనిక చర్య షురూ కానుందా? అసలు సైనికచర్య అంటే ఏంటి? డైరెక్టుగా ఉగ్రవాదులను లేపేస్తే%ఔ%అవి సర్జికల్ స్ట్రైక్స్. ఆ ఉగ్రవాదుల వెనుక ఉన్న పాక్‌కి బుద్ధి వచ్చేలా యుద్ధం ప్రకటిస్తే%ఔ% అది సైనిక చర్య. దీనికోసమే ఇప్పుడు దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇక కలలో కూడా ఊహించని రీతిలో ఉగ్రవాదులను శిక్షిస్తామని కొద్ది రోజుల క్రితమే బిహార్‌లో మోదీ చెప్పారు. ప్రధాని మోదీతో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఇండియన్ నేవీ చీఫ్ దినేష్ త్రిపాఠి భేటీ అయ్యారు. అరేబియా సముద్రంలో నౌకా దళ సన్నద్ధతపై చర్చించారు. అంతకు ముందు ప్రధాని మోదీతో జమ్ముకశ్మీర్ సీఎం అబ్దుల్లా భేటీ అయ్యారు. జమ్ముకశ్మీర్‌లో భద్రతా పరిస్థితులపై చర్చించారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత మోదీతో ఆయనకు ఇది తొలి సమావేశం కావడం గమనార్హం.

# లిక్కర్ స్కామ్ లో మరింత దూకుడు...

**తిరుపతి, మే 5, పెన్ పవర్:**

ఏపీ లిక్కర్ స్కాంపై స్కాన్ చేస్తున్న సిట్ మరింత దూకుడు పెంచింది. కేసులో కింగ్ పిన్ గా వ్యవహరించిన రాజ్ కేసిరెడ్డి అరెస్టుతో లిక్కర్ డొంకంతా కదులుతోందన్న టాక్ విన్పిస్తోంది. సిట్ విచారణలో కేసిరెడ్డి చెప్తున్న కీలక విషయాల ఆధారంగా విచారణను మరింత స్పీడప్ చేసింది. ఏపీ లిక్కర్ స్కాంతో సంబంధం ఉందటూ వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మరింత మందిని అరెస్ట్ చేసేందుకు సిట్ పావులు కదుపుతుందని సమాచారం. ఈ కేసులో లింక్ ఉన్న ప్రతీ ఒక్కరిని అరెస్ట్ చేసి విచారించేందుకు రంగం సిద్ధం చేసినట్లు ఏపీ రాజకీయవర్గాల్లో టాక్ విన్పిస్తోంది. ఇప్పటివరకు సాగిన విచారణ ఓ లెక్క%ఔ%ఇకనుంచి సాగనున్న విచారణ మరో లెక్క అనేవిధంగా సిట్ విచారణ కొనసాగనుందని తెలుస్తోంది. ఎందుకంటే ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ గత ప్రభుత్వంలో సీఎంలో పనిచేసిన టీం పెట్టుకున్న పిటిషనును ఏపీ హైకోర్టు విచారించింది. అరెస్టు నుంచి మినహాయింపు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేయడంతో..గత ప్రభుత్వంలో జగన్ ఓఎస్డీగా పనిచేసిన క్రిష్ణమోహన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, బాలాజీ గోవిందప్ప అరెస్ట్ తప్పదా అన్న చర్చ జరుగుతోంది. ఇప్పటికిప్పుడు బెయిల్ ఇవ్వలేమని ఏపీ హైకోర్టు తేల్చి చెప్పడంతో వీరంతా భయపడుతున్నారట. ఎందుకంటే లిక్కర్ స్కాంలో అరెస్టు అయిన కొందరు నిందితులు తమ పేర్లు చెప్పినందున ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఈ ముగ్గురు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లను దాఖలు చేశారు. నిందితులు తమ పేర్లు చెప్పారని, వారి రిమాండ్ రిపోర్టులు ఆధారంగా తమను అరెస్టు చేసే అవకాశం ఉందని గత ప్రభుత్వంలో ఓఎస్డీగా పనిచేసిన క్రిష్ణమోహన్ రెడ్డి, అప్పటి సీఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డిని అరెస్ట్ భయం వెంటాడుతోందట. అంతేకాదు మద్యం స్కాంలో పాత్రధారిగా అనుమానిస్తున్న బాలాజీ గోవిందప్ప సైతం అరెస్ట్ భయంతో టెన్షన్ పడుతున్నారని టాక్. బెయిల్ ఇవ్వడం కుదరదని హైకోర్టు స్పష్టం చేయడంతో త్వరలోనే ఈ ముగ్గురు అధికారులు అరెస్ట్ తప్పదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏపీ లిక్కర్ స్కాం కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డిని సిట్ కస్టడీలోకి తీసుకొని విచారిస్తోంది. అయితే కస్టడీలో కేసిరెడ్డి పొంతనలేని సమాధానాలు చెప్పినట్లు



ప్రచారం జరుగుతోంది. సిట్ అధికారులు మాత్రం మరింత లోతుగా ప్రశ్నించేందుకు ప్రయత్నిస్తున్నారు. అసలు లిక్కర్ స్కాంకు బీజం వేసిందెవరు? ఇందులో ఎవరెవరు ఉన్నారు.? వారి మధ్య ఎలాంటి సంబంధాలున్నాయి? ఎంత నగదు లావాదేవీలు జరిగాయి.? మొత్తం ఎంత మద్యం సేల్ అయింది? మిగిలిన నిందితులెవరు? కీలక సాక్షిగా భావిస్తున్న విజయసాయిరెడ్డి చెప్పినదంతా నిజమేనా? అన్న ప్రశ్నలు సంధిస్తూ సమాధానాలు రాబట్టే అవకాశం ఉందని పలువురు విశ్లేషకులు అంటున్నారు మరోవైపు కేసులో నిందితులుగా ఉన్న రాజ్ కేసిరెడ్డి, చాణక్య ఆస్తుల వివరాలను సిట్ సేకరిస్తోంది. స్కామ్జరిగిన సమయంలో కొనుగోలు చేసిన ఆస్తుల వివరాలివ్వాలని రిజిస్ట్రార్ శాఖ ఐజీకి లేఖలు ఇచ్చింది సిట్. ఏపీతో పాటు తెలంగాణ ఐజీ రిజిస్ట్రార్కు కూడా లేఖ రాసింది. కేసిరెడ్డి భారీగా ఆస్తులు కొనుగోలు చేసినట్లు గుర్తించారు సిట్అధికారులు. మరోవైపు కేసిరెడ్డి పీఏ పైలా దిలీప్ ను కూడా సిట్ అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కేసిరెడ్డి ఆర్థిక వ్యవహారాలన్నీ దిలీప్ చూశాడని సీట్ గుర్తించింది. మొత్తానికి ఏపీ లిక్కర్ స్కాం తేనెతుట్టే కదులుతోందన్న వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గత ప్రభుత్వంలో జగన్ ఓస్టీగా పనిచేసిన అధికారుల అరెస్ట్ కు ఏపీ హైకోర్టు లైన్ క్లియర్ చేయడంతో%ఔ%ఇక ఆ తర్వాత అరెస్టులు పెద్ద తలకాయలదాకా వెళ్తుందా అన్న అనుమానాలు వైసీపీ వర్గాల్లో విన్పిస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఏదైనా జరగవచ్చు..జరగకపోవచ్చు అనే టాక్ విన్పిస్తోంది. అయితే సిట్ ఇంకా ఎవరెవరిని అరెస్టు చేస్తుంది అన్నది చూడాలి.

# ఎన్టీఆర్ కు భారతరత్న...

**విజయవాడ, మే 5, పెన్ పవర్:**


నందమూరి తారక రామారావుఅ పేరే ఒక ప్రభంజనం. ఆ పేరులో ఉంటుంది ఓ వైబ్రేషన్. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన రికార్డ్ ఆయనకే సొంతం. తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశ దిశలా వ్యాపింపజేసిన మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్. పేద, బడుగు వర్గాల కోసం ఎన్టీఆర్ కృషి చేశారు. వెండితెరపై భగవంతుడిగా సాక్షాత్కారం ఇచ్చారు ఎన్టీఆర్. ఎన్నెన్నో పౌరాణిక పాత్రలతో మెప్పించారు. సినీ రంగంలో ఉంటూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేవారు. రాజకీయాల్లోకి వచ్చి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. అటువంటి మహెూన్నత శిఖరానికి సరైన గుర్తింపు లభించలేదు. భారతరత్న పురస్కారం అందని ద్రాక్షగా ఉంది. అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ విషయంలో సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో నిన్ననే అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవ సభలో ఎన్టీఆర్ ను స్మరించుకున్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. దీంతో ఎన్టీఆర్ కు భారతరత్న పురస్కారం ఇవ్వాలన్న విన్నపం మరోసారి తెరపైకి వచ్చింది. నందమూరి తారక రామారావు చనిపోయి 29 సంవత్సరాలు అవుతోంది. ఆయన తెలుగు ప్రజల మదిలో చిరస్థాయిగా ఉన్నారు. కానీ ఇంతవరకు ఆయనకు అత్యున్నత పురస్కారం భారతరత్న అందివ్వలేదు. ఎన్టీఆర్కు భారతరత్న ఇవ్వాలని చాలా రోజులుగా డిమాండ్లు, విజ్ఞప్తులు వినిపిస్తున్నాయి. టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నుంచి సాధారణ వ్యక్తుల వరకు అందరూ అదే డిమాండ్ వినిపిస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో చేసిన తప్పులను సరిదిద్దుతామని పదేపదే నరేంద్ర మోడీ చెప్పుకొస్తున్నారు. కానీ ఎన్టీఆర్ విషయంలో మాత్రం ఆలోచించడం లేదు. ప్రతి రిపబ్లిక్ డేకు ముందు ఎన్టీఆర్ భారతరత్న ఇస్తారని తెలుగువారు ఎదురుచూడడం.. తరువాత నిరాశలో మునిగిపోవడం జరుగుతోంది. ప్రస్తుతం ఎన్డీఏలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉండడం.. కేంద్ర పెద్దలు సైతం సానుకూలంగా ఉండడంతో వచ్చే ఏడాదికైనా ఎన్టీఆర్ కు భారతరత్న ప్రకటించాలని ఏపీ ప్రజలు కోరుతున్నారు. పొరుగున ఉన్న తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంజీఆర్ కుమరణానంతరం భారతరత్న పురస్కారం



దక్కింది. కానీ ఎన్టీఆర్ విషయంలో మాత్రం అన్యాయం జరుగుతూనే ఉంది. దీనికి కారణాలు లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించారు నందమూరి తారక రామారావు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఏలుబడి ఉన్న క్రమంలో ప్రాంతీయ పార్టీలకు దిక్సూచిగా నిలిచారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఎన్టీఆర్ అంటే విపరీతమైన కోపం. అయితే ఎన్టీఆర్ మరణించిన తర్వాత టిడిపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉండేది. ఆ సమయంలో కూడా ఎన్టీఆర్కు భారతరత్న అవార్డు లభించలేదు. తరువాత యూపీఏ, యూపీఏ 2 ప్రభుత్వాలు వచ్చాయి. అప్పుడు కూడా కనీస పరిగణలోకి తీసుకోలేదు. మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు కూడా ఎన్టీఆర్ కు భారతరత్న ప్రకటించలేదు. అయితే ఇప్పుడు ఎన్డీఏలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉంది. ప్రధాని మోదీ చంద్రబాబు విన్నపాలను మన్నిస్తున్నారు. అదే సమయంలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరి ఉన్నారు. ఆమె ఎన్టీఆర్ కుమార్తె. చంద్రబాబుతో పాటు పురందేశ్వరి ప్రయత్నిస్తే నందమూరి తారక రామారావుకు తప్పకుండా భారతరత్న వచ్చే అవకాశం ఉంది. ప్రధాని మోదీ తాజాగా ఎన్టీఆర్ ప్రస్తావన తీసుకురావడంతో.. వచ్చే ఏడాది తప్పకుండా భారతరత్న ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# ఆంధ్రా అంటే అమరావతి ఒక్కటే కాదు.. వైసీపీ కొత్త అస్త్రం

**కర్నూలు, మే 5, పెన్ పవర్:** రాజధాని విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విఫలమైంది. దాని పర్యవసానాలను 2024 ఎన్నికల్లో అనుభవించింది. అయినా సరే అమరావతి రాజధాని విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంకేతాలు పంపుతోంది. మరో కొత్త ప్రచారానికి తెరలేపింది. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభమైన సంగతి తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరై అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. అత్యంత వేడుకగా ఈ కార్యక్రమం కొనసాగింది. జాతీయస్థాయిలో సైతం గుర్తింపు సాధించింది. కూటమి ప్రభుత్వానికి ఎనలేని ఖ్యాతిని తెచ్చింది. ప్రధాని నరేంద్ర మోడీ సైతం తమ వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. మూడేళ్లలో ప్రజా రాజధానిని చంద్రబాబు నిర్మించి తీరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ప్రజలు కూడా అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతుందని ఆశిస్తున్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సరికొత్త ప్రచారానికి దిగుతోంది. అమరావతి రాజధాని పునర్నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ఆహ్వానం పంపింది ప్రభుత్వం. కానీ కార్యక్రమానికి ఆయన గైర్హాజరయ్యారు. ఆపై గతం మాదిరిగా అమరావతి టెండర్ల పైన విమర్శలు చేస్తున్నారు. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆ పార్టీ సోషల్ మీడియా సైతం ఇదే అంశాన్ని తెరపైకి తెచ్చింది. ప్రభుత్వం భారీగా అప్పులు చేసి అమరావతికి ఆ మొత్తాన్ని పరిమితం చేస్తోందని ఆరోపిస్తోంది. ఆంధ్ర అంటే ఒక్క అమరావతి మాత్రమే కాదని.. ఉత్తరాంధ్రతో పాటు



రాయలసీమ ప్రాంతాలు ఉన్నాయని గుర్తుచేస్తోంది. పాలనా వికేంద్రీకరణ అన్నది లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తోంది. గత రెండు రోజులుగా వైసీపీ సోషల్ మీడియా దీనిపైనే పెద్ద ఎత్తున ట్రోల్ చేస్తోంది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మీడియాతో మాట్లాడారు. అప్పులు చేసి అమరావతికి పెట్టడం దారుణమన్నారు. ఇది కచ్చితంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని పణంగా పెట్టడమేనని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతమైన అమరావతికి కృష్ణానది ముంపు ప్రమాదం ఉందని చెప్పారు. నిజంగా ఆ భయం లేకపోతే దాదాపు రూ.1100 కోట్లతో ఐదు ఎత్తిపోతల పథకాలు ఎందుకు నిర్మిస్తారని ప్రశ్నించారు. వాటిని నిర్మించకపోతే అమరావతికి రుణాలు ఇవ్వలేమని బ్యాంకులు హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో జాతీయ రహదారులకు కిలోమీటర్ కు 20 కోట్లు ఖర్చు పెడుతుంటే. అమరావతిలో 59 కోట్లు ఎందుకు ఖర్చు పెడుతున్నారని ప్రశ్నించారు సాకే శైలజానాథ్. తద్వారా కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు రాజధానులఅంశాన్ని తెరపైకి తెచ్చింది. అది వర్కౌట్ కాలేదు. అమరావతిని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించకూడదని భావించింది. కానీ 2024 ఎన్నికల్లో అధికారం కోల్పోవడంతో సీన్ మారింది. మళ్లీ అమరావతికి కొత్త కళ ప్రారంభం అయ్యింది. అంగరంగ వైభవంగా అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవం చేసుకుంది. అయితే ఆ క్రెడిట్ కూటమి ప్రభుత్వానికి దక్కకూడదని ఇప్పుడు కొత్త ఆలోచనలతో ముందుకెళ్తోంది వైయస్సార్ కాంగ్రెస్. ప్రజలకు వాస్తవాలు వివరించే ప్రయత్నం చేస్తోంది. మరి అవి ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# ఏపీలో విచిత్రవాతావరణం



**విజయవాడ, మే 5, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో బుధవారం వరకు భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉంటాయి. మంగళవారం వరకు పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు చెట్ల కిందకు వెళ్లి నిలబడరాదని ఏపీ విపత్తులు నిర్వహణ శాఖ సూచించింది. మరోవైపు రానున్న రెండు రోజులు ఉష్ణోగ్రతలు 41.5 డిగ్రీల నుంచి 43 డిగ్రీల మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారుశ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం , అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి-మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరోవైపు కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, కృష్ణా, ఎన్టీఆర్, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఆదివారం నాడు మోస్తరు వర్షాలు కురవనున్నాయి. తిరుపతి మంగనెల్లూరులో శనివారం 42.8 డిగ్రీల పగటి ఉష్ణోగ్రత నమోదైంది. బలమైన ఈదురుగాలులు వీచే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కిందకు వెళ్లకూడదని సూచించారు. నేడు కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు 41-42.5ళీ%జ% మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందని, ఎండల నుంచి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నాయి. విశాఖ, అల్లూరి, ఉభయ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు.. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురవనున్నాయి. పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశముందన్న రాష్ట్ర విపత్తుల నిర్వహణశాఖ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మరోవైపు విజయవాడ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. భారీ ఈదురు గాలులు, ఉరుములతో వర్షం కురుస్తోంది. వాతావరణం చల్లగా మారడంతో సేదదీరుతున్నారు నగర ప్రజలు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

**రెడ్ అలెర్ట్...**

5 జిల్లాలకు రెడ్ అలర్ట్, 6 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారరు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్. ప్రకాశం,కృష్ణా,బాపట్ల, నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు చెప్పారు. పిడుగులు కూడా పడొచ్చు. గంటకు 60-85 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఇక అల్లూరి సీతారామరాజు, విజయనగరం, అనకాపల్లి పలు చోట్ల పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురవొచ్చు. విశాఖ, కాకినాడ, కోనసీమ పరిసర జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. హోర్డింగ్స్, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదని సూచించారు. ప్రకాశం, కృష్ణా, బాపట్ల, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయంది. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 60-85 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయంది. ఇక


అల్లూరి సీతారామరాజు, విజయనగరం, అనకాపల్లి, విశాఖ, కాకినాడ, కోనసీమ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది విపత్తుల నిర్వహణ సంస్థ. ఈ జిల్లాల్లో పలు చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయంది. విశాఖ, కాకినాడ, కోనసీమ పరిసర జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వానలు పడతాయంది. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. హోర్డింగ్స్, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదని చెప్పింది. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది.

# జగన్ అష్టదిగ్భంధనం



**విజయవాడ, మే 5, పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్ కు ఇప్పుడు కష్టాలు మొదలవుతాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తి కావస్తుండటంతో ఇక జగన్ ను అన్ని రకాలుగా అష్టదిగ్భంధనం చేసే పనిలో ఉన్నారు. ఎటూ కదలకుండా కేసులు జగన్ ను చుట్టుముట్టే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. టీడీపీ కార్యకర్తలు ఎప్పటి నుంచో జగన్ అరెస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. తమ అధినేత చంద్రబాబును నాడు స్కిల్ డెవలెప్ మెంట్ స్కామ్ కేసులో అరెస్ట్ చేసి యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో ఉంచిన ఘటనను నేటికీ మరిచిపోలేకపోతున్నారు. చిన్నా చితాకా నాయకులను అరెస్ట్ చేసినప్పటికీ, వివిధ కేసులను నమోదు చేసినప్పటికీ వారు శాంతించడం లేదు. అసలు పెద్ద చేపను పట్టుకోవాలంటూ సోషల్ మీడియాలో తెలుగు తమ్ముళ్లు ఫైర్ అవుతున్నారు. దీంతో ఒక్కొక్క కేసు కూడా జగన్ మెడకు చుట్టుకునే అవకాశాలున్నాయి. మద్యం స్కామ్ కేసులో కీలక నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు జగన్ పై కేసులు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన రాజ్ కసిరెడ్డి ఇచ్చిన వాంగ్మూలంతో పాటు కస్టడీలో ఆయన చెప్పిన విషయాలతో జగన్ పై కేసు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఆషామాషీగా కాకుండా పక్కా ఆధారాలతో కేసులు నమోదు చేయాలని పై నుంచి ఆదేశాలు ఉండటంతో అన్నీ ఆధారాలను తీసుకున్న తర్వాత కేసు నమోదు చేసే అవకాశముందిమరొకవైపు గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఇసుక దందాపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇసుకతో పాటు పక్కా ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలను కూడా బయటకు తీస్తున్నారు. ఇక విశాఖపట్నంలో పలు చోట్ల భూకబ్జాలకు పాల్పడిన విషయాలపై కూడా కేసులు నమోదయ్యే అవకాశాలున్నాయి. వీటన్నింటికీ సూత్రధారి జగన్ అని పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. జగన్ ను అరెస్ట్ చేయాలంటే ఒక్క కేసుతో సరిపెట్టడం కంటే వరస కేసులు నమోదు చేస్తూ జైలులో నుంచి బయటకు రానివ్వకుండా చేయాలన్న ఆలోచనలో ఉండి అన్ని కేసులను కూలంకషంగా శోధించి అందుకు సంబంధించిన ఆధారాలను పకడ్బందీగా సేకరిస్తున్న పోలీసులు త్వరలోనే కేసు నమోదు చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్నట్లు తెలిసింది. అందుకే ఇన్ ఛార్జుల సమావేశంలో... రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమయ్యే వరకూ వేచి ఉన్న పోలీసులు ఇప్పుడు కేసుల విషయంలో మరింత వేగం పెంచారు. లిక్కర్ స్కామ్ తో పాటు శాండ్ స్కామ్, బియ్యం అక్రమ రవాణా, భూ కబ్జాలు ఇలా అన్ని వైపుల నుంచి కార్నర్ చేసేలా నరుక్కుంటూ వస్తున్నారు. జగన్ కు కూడా ఈ సంకేతాలు అందడంతోనే ఇటీవల జరిగిన జిల్లా ఇన్ ఛార్జి సమావేశాల్లో ఫ్రీ హ్యాండ్ ఇచ్చారంటున్నారు. వారి ముందు క్యాలెండర్ కూడా పెట్టారంటున్నారు. బూత్ లెవెల్ లో నియామకాలు చేపట్టేందుకు కూడా డెడ్ లైన్ పెట్టారని, తాను బయట ఉండే అవకాశంలేదని తెలుసుకుని జగన్ ఈ రకమైన డెసిషన్ తీసుకున్నారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# మూడేళ్లలో ముగింపు సాధ్యమేనా



**గుంటూరు, మే 5, పెన్ పవర్:** అమరావతి రాజధాని రీలాంచ్ పనులు ప్రారంభం కానున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన పూర్తయిన తర్వాత పాత డిజైన్లతోనే నిర్మించాలని నిర్ణయించారు. ఇప్పటికే సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు సంబంధించిన డిజైన్లు పూర్తి కావడంతో పాటు వాటికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి కావడంతో ఇక నిర్మాణ పనులు ఊపందుకోనున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీనులైన వేదిక నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడేళ్లలో అమరావతి రాజధాని పనులను పూర్తి చేస్తామని చెప్పారు. మోదీ కూడా తన ప్రసంగంలో మూడేళ్లలో పూర్తి అవుతుందని తెలిపారు. దీంతో అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతలన్నీ మున్సిపల్ మంత్రి నారాయణకు చంద్రబాబు నాయుడు అప్పగించారు.అయితే మూడేళ్లలో అమరావతి నిర్మాణపనులు పూర్తి కావడం అంటే ఆషామాషీ కాదు. 365 రోజులు 24 %శ% 7 పనిచేసినా సమయం సరిపోతుందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పునాదులు తీయడం నుంచి నిర్మాణాలు పూర్తి చేయాలంటే అంత సులువు కాదని ఇంజినీరింగ్ నిపుణులు చెబుతున్నారు. ఒక్కొక్క టవర్ నిర్మాణం చేయాలంటే ఎంతో సమయం తీసుకుంటుంది. అందుకు అవసరమైన ముడిసరుకుతో పాటు అనుభవజ్ఞులైన ఇంజినీర్లతో పాటు కార్మికులు కూడా అవసరం. అంతా తీసుకున్నా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పరిస్థితులు రాజధాని నిర్మాణ పనులకు తరచూ అంతరాయం ఏర్పరచే అవకాశముందని అంచనాలు వినపడుతున్నాయి వర్షాలు.. తుపానులు... సముద్ర తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం కావడంతో నిత్యం వర్షాలతో పాటు తుపానులు కూడా ఏడాదిలో ఎక్కువ సార్లు వస్తుంటాయి. జులై నెల వచ్చిందంటే ఇక వర్షాలు మామూలుగా పడవు. ఆగస్టు నుంచి కొంత వర్షాల విషయంలో తెరిపి ఇచ్చినప్పటికీ అక్టోబరు, నవంబరు నెలలో తుపానులు పొంచి ఉన్నాయి. సముద్ర తీర ప్రాంతానికి అమరావతి దగ్గరగా ఉండటంతో ఈదురుగాలులతో పాటు భారీ వర్షాలు పడితే పనులకు ఆటంకం ఏర్పడే అవకాశాలున్నాయంటున్నారు. మే నెలలో డిజైన్లు ఖరారయి పనిలో దిగి పునాదులు తవ్వేసరికి జులై వచ్చేస్తుంది. ఇక వర్షాలతో పనులు ముందుకు సాగే అవకాశం లేదు. పోలవరం పనులే పదేళ్ల నుంచి వివిధ ఆటంకాలతో పూర్తి కాకపోవడాన్ని చూసినట్లు ఇంజినీర్లు చెబుతున్నారు. వేసవిలో కూడా అకాల వర్షాలు ముంచెత్తుతున్నాయి. మరో వైపు కృష్ణానదికి వరద ముప్పు ఎప్పుడూ పొంచి ఉంటుంది. వరద వస్తే మాత్రం అమరావతి ప్రాంతంలో నీరు చేరుతుంది. ఇది కూడా పనులకు ఆటంకంగా మారతాయి. వీటికి తోడు పండగలు, పబ్బాలు ఇలా అన్ని కలుపుకుంటూ పోతే మూడేళ్ల సమయం ఇంత పెద్ద సమయంలో పనులు పూర్తి చేయడం సాధ్యం కాకపోవచ్చన్నది ఇంజినీరింగ్ నిపుణుల అంచనా. ఏదైనా ఒక భవనం అయితే పూర్తి చేయవచ్చు కానీ.. యుద్ధ ప్రాతిపదికపై అన్ని హంగులతో బరిలోకి దిగినా ప్రకృతి ఏ మేరకు రాజధాని నిర్మాణానికి సహకరిస్తుందన్నది ఇప్పుడు అందరిలోనూ టెన్షన్ రేపుతుంది. అయితే చంద్రబాబు ఆదేశాల మేరకు టెండర్లు దక్కించుకున్న సంస్థలు వీలయినంత త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్న లక్ష్యంతో బరిలోకి దిగుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# సూపర్ సిక్స్ అమలు ఎప్పుడు




**నెల్లూరు, మే 5, పెన్ పవర్:** జనసేనలో చేరికలు నిలిచిపోయాయి. గత కొద్ది రోజుల నుంచి కార్పేటర్లు మినహాయించి అదీ అవసరమైన విశాఖ వంటి ప్రాంతాలల మాత్రమే చేరికలు జరిగాయి. అంతే తప్ప ఒక స్థాయి నేతలు ఎవరూ జనసేనలో చేరకపోవడానికి కారణాలేంటన్న దానిపై పార్టీలో చర్చ జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పటయిన తొలినాళ్లలో జనసేనలో భారీ స్థాయిలో చేరికలు కొనసాగాయి. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయ భాను, కిలారు రోశయ్య తదితరులు పార్టీలో చేరారు. దీంతో ఇంకా అనేక మంది క్యూ లో ఉన్నారన్న ప్రచారం సాగింది. అయితే కొందరు నేతలు టీడీపీ వైపు వెళ్లిపోయారు. కాపు సామాజికవర్గమయినా ఆళ్ల నాని టీడీపీలో చేరిపోయారు. అయితే చేరిన వారంతా పెద్దగా యాక్టివ్ గా లేకపోవడంతో పాటు వారికి ప్రాధాన్యత కూడా దక్కడం లేదన్న అభిప్రాయం బలంగా ఏర్పడింది. జనసేనలో చేరితే అక్కడ పవన్ కల్యాణ్ వద్దకు వెళ్లాలంటే ముందు చాలా మంది నేతలను దాటుకుని వెళ్లాల్సి ఉంటుందని, కండువా కప్పే సమయంలో తప్ప మరోసారి ఆయనను కలిసే అవకాశముండదని అర్థమయింది. వైసీపీలో జగన్ తరహాలోనే ఇక్కడ కూడా ఉండటంతో రెండింటికీ పెద్ద తేడా ఏముందన్న ప్రశ్న అందరిలోనూ కలుగుతుంది. తోట త్రిమూర్తులు వంటి వారు కూడా జనసేనలోకి వస్తారని, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి పెద్దయెత్తున నేతలు వచ్చి చేరిపోతారన్న ప్రచారం చివరకు ప్రచారానికే పరిమితమయింది ఆసక్తి చూపని పవన్... కానీ చేరికలకు పవన్ కల్యాణ్ పెద్దగా ఆసక్తి కనపర్చడం లేదని తెలిసింది. నేతలు ఎక్కువయ్యే కొద్దీ అనవసర టెన్షన్ తప్ప మరొకటి ఉండదని భావించి పవన్ కల్యాణ్ చేరికలకు సుముఖంగా లేరంటున్నారు. ప్రస్తుతం సాఫీగా సాగుతున్న పార్టీలో కొత్త వారిని చేర్చుకుని తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకని ఆయన ఆలోచన చేస్తున్నారని అంటున్నారు. విశాఖ నేత అవంతి శ్రీనివాస్ జనసేనలో చేరేందుకే వైసీపీకి రాజీనామా చేసినప్పటికీ పవన్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో ఆయన టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ఇలా అనేక మంది నేతలు ప్రయత్నించినప్పటికీ పవన్ కల్యాణ్ రెడ్ సిగ్నల్ వేయడంతోనే వారు ప్రస్తుతం వైసీపీలో కొనసాగుతున్నారని కూడా అంటున్నారు. రొకవైపు కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకూ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి బయలుదేరిందని, కేవలం అమరావతి మీదనే ఫోకస్ పెట్టడం, రాజధాని నిర్మాణానికే నిధులు కేటాయించడం, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, అందుకే జనసేన, టీడీపీలో చేరడం కంటే వైసీపీలో కొనసాగడమే మంచిదన్న ఆలోచనలో కూడా కొందరు ఉన్నారు. నేతలు అన్ని లెక్కలు వేసుకున్న తర్వాత ఇతర పార్టీలో చేరడం కంటే ఉన్న పార్టీలోనే ఉండి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవచ్చన్న భావనలో ఉన్నారని చెబుతున్నారు. మొత్తం మీద జనసేనలో చేరికలు లేవని అంటున్నారు. మరి ఏది నిజమనేది చూడాలి

# సగం ధరకే పసిడి దాణా

**ఏలూరు, మే 5, పెన్ పవర్:** పాడి రైతులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడి రైతులకు 50 శాతం రాయితీతో పోషకాలతో కూడిన పశువుల దాణా అందించనుంది. కుటుంబానికి గరిష్టంగా రెండు పెద్ద పశువులు, ఒక దూడకు 90 రోజులకు గాను 450 కేజీల దాణాను పంపిణీ చేయనుంది. రూ.1100 విలువైన 50 కేజీల దాణా బస్తాను రూ.555కే అందించనుంది. పశు గ్రాసం కొరతను అధిగమించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు.పశువుల పెంపకందారులకు పోషకాలతో దాణా అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. కిలో రూ.22.11కు కొనుగోలు చేసి రైతు సేవా కేంద్రాలు, పశు వైద్యశాలల ద్వారా రూ.11.10కే పంపిణీ చేయనుంది. 20 శాతం ప్రొటీన్ కలిగిన పశువుల దాణాను పాడిరైతులకు అందించనుంది. తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడిరైతులను ఈ లబ్ధి పొందేందుకు అర్హులుగా నిర్ణయించింది.ఒక్క కుటుంబానికి రెండు పెద్ద పశువులు, ఒక దూడకు 90 రోజులకు విడతల వారీగా 450 కిలోల దాణాను 50 శాతం రాయితీపై పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 21 లక్షల మంది పాడిరైతులకు లబ్ధి చేకూరేలా రూ.69 కోట్ల వ్యయంతో 31,067 టన్నుల దాణా పంపిణీకి ఏపీ పశు సంవర్ధక శాఖ చర్యలు చేపట్టింది.50 కిలోల పశువుల దాణా బస్తాను రూ.1,100కు కొనుగోలు చేసి రూ.555లకే పాడి రైతులకు అందజేస్తారు. రైతులకు 50 శాతం రాయితీతో దాణా పంపిణీ చేయడం వల్ల ఆర్థికంగా అదనపు భారం పడుతున్నప్పటికీ...రైతులు వేసవిలో పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు ఈ చర్యలు చేపట్టారు.పశువుల విక్రయాలు తగ్గించేందుకు, పాడి ఉత్పత్తులు పెంచేందుకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని అధికారులు తెలిపారు. అర్హులైన పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులు కోరారు.

ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకంపై అప్డేట్ ఇచ్చింది. మే నెలలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయంగా రూ.20 వేలు అందించనుంది. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజనతో కలిపి దీనిని అమలు చేస్తారు.రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా మూడు విడతల్లో రూ.20 వేలు అందించనున్నారు. ఇందులో పీఎం కిసాన్ ద్వారా కేంద్రం రూ.6000, రాష్ట్ర ప్రభుత్వం రూ.14000 కలిపి మొత్తం రూ.20 వేలు అందించనున్నారు. ఈ ఆర్థిక సాయాన్ని మూడు విడతల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయనున్నారు.

## మహానాడులో అన్ని స్పెషల్సే...

# 7న భూమి పూజ

**కడప, మే 5, :** ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడుపై తెలుగుదేశం పార్టీ దృష్టి సారించింది. ఈ నెల 27 నుంచి మూడు రోజులపాటు మహానాడును కడప జిల్లా కేంద్రంలో నిర్వహించాలని అధిష్ఠానం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో.. పార్టీ ఎమ్మెల్సీలు బీద రవిచంద్రా, దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణరాజు కడపకు వెళ్లి.. పలు ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు.కడప సమీపంలోని సీకే దిన్నె మండలం చెర్లోపల్లి, పబ్బాపురం గ్రామాల పరిధిలోని భూములను పార్టీ అధిష్ఠానం అనుమతితో.. మహానాడు కోసం ఎంపిక చేశారు.మహానాడు ప్రాంగణం, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్‌కు స్థలాలను ఎంపిక చేశారు. ఈ స్థలం కడపను తిరుపతి, చిత్తూరు, అనంతపురం, హైదరాబాద్ మార్గాలతో కలిపేదిగా ఉందని నేతలు చెబుతున్నారు.స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి ద్వారా భూముల యాజమానుల నుంచి నిరభ్యంతర పత్రాలు తీసుకున్నారు.శాటిలైట్ మ్యాప్ ద్వారా మహానాడుకు అవసరమైన స్థలాల వివరాలను.. నేతలకు కమలాపురం ఎమ్మెల్యే వివరించారు. మరింత స్థలం అవసరమైనా రైతుల అనుమతి తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.మహానాడు 2025కు సంబంధించి ఈ నెల 7న పనులకు భూమిపూజ నిర్వహించి, వేగంగా పూర్తి చేయాలని నేతలు నిర్ణయించారు.పార్టీలో సంస్కరణలు తీసుకురావడానికి, యువతకు ప్రాధాన్యత ఇవ్వడానికి ఈ మహానాడు వేదికగా మారే అవకాశం ఉంది. పార్టీలో యువ నాయకులకు పెద్ద పదవులు ఇవ్వడం, పార్టీ నిర్మాణంలో మార్పులు వంటి అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది.ఈ వేడుక సందర్భంగా నారా లోకేష్‌కు పార్టీలో మరింత కీలకమైన బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. కొత్త తరం నాయకత్వానికి పెద్దపీట వేయాలనే యోచనలో తెలుగుదేశం పార్టీ ఉంది.పార్టీ శ్రేణులను ఏకం చేసి.. వారిలో నూతనోత్సాహాన్ని నింపడానికి ఈ మహానాడు దోహదపడుతుందని టీడీపీ నేతలు చెబుతున్నారు.తెలుగుదేశం పార్టీ మహానాడులో వంటలు ఎప్పుడూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఈ వేడుకకు హాజరయ్యే వేలాది మంది కార్యకర్తలకు రుచికరమైన, సాంప్రదాయ వంటకాలను వడ్డిస్తారు. ప్రతి సంవత్సరం, మహానాడులో వంటల ప్రత్యేకతలు మారుతూ ఉంటాయి.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సాంప్రదాయ వంటకాలకు మహానాడులో ప్రాధాన్యత ఇస్తారు. పులిహోర, దద్దోజనం, పొంగలి, సాంబారు, రసం, కూరలు, పప్పు, పెరుగు, మజ్జిగ వంటి వంటకాలు తప్పనిసరిగా ఉంటాయి. స్థానిక రుచులకు అనుగుణంగా ప్రత్యేక వంటకాలు కూడా తయారు చేస్తారు.


# గిల్‌కు టెస్ట్ వైస్ కెప్టెన్సీ పగ్గాలు.. బుమ్రాను తప్పించడానికి కారణం ఇదే!




**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 20 నుంచి జరగనున్న ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ కు టీమిండియా వైస్ కెప్టెన్ ఎవరో ఒక క్లారిటీ వచ్చేసింది. రోహిత్ శర్మ డిప్యూటీగా యువ బ్యాటర్ శుభమాన్ గిల్ ను టెస్ట్ వైస్ కెప్టెన్ గా ఎంపిక చేయడం దాదాపుగా ఖాయమైంది. మరో వారం రోజుల్లో ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ కు భారత జట్టును ప్రకటించనున్నారు. ఈ నేపథ్యంలో భారత రెగ్యులర్ టెస్ట్ కెప్టెన్ బుమ్రాకు బీసీసీఐ షాక్ ఇచ్చినట్టు తెలుస్తుంది. బుమ్రాను టెస్ట్ వైస్ కెప్టెన్ నుంచి తప్పించడానికి కారణం లేకపోలేదు. వర్క్ లోడ్ మేనేజ్ మెంట్ కింద బుమ్రాకు వైస్ కెప్టెన్సీ ఇవ్వట్లేదు.

ఇంగ్లాండ్ తో భారత్ 5 టెస్ట్ మ్యాచ్ లో సుదీర్ఘ సిరీస్ ఆడనుంది. దాదాపు రెండు నెలల పాటు జరిగే ఈ మెగా సిరీస్ కు బుమ్రా గాయపడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఒకవేళ రోహిత్ శర్మ ఫిట్ గా లేకపోతే అతని స్థానంలో వైస్ కెప్టెన్ పూర్తి ఫిట్ నెస్ తో ఉండాలి. కానీ ఒక ఫాస్ట్ బౌలర్ గా బుమ్రా ఫిట్ నెస్ పై అనుమానాలు నెలకొన్నాయి. ఇంగ్లాండ్ లో కూడా బుమ్రాను అని టెస్టులు ఆడించే ఉద్దేశ్యంలో బీసీసీఐ లేనట్టు తెలుస్తోంది. బుమ్రా మూడు సంవత్సరాలుగా టెస్ట్ క్రికెట్‌లో వైస్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు రోహిత్ గైర్హాజరీలో ఈ ఫాస్ట్ బౌలర్ మూడు మ్యాచ్‌లలో భారత జట్టుకు నాయకత్వం వహించాడు. ఇటీవలే ముగిసిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ స్థానంలో చివరి టెస్టులో కెప్టెన్సీ చేస్తూ బుమ్రా గాయపడ్డాడు. దీంతో సుదీర్ఘ ఫార్మాట్ లో బుమ్రాకు వీలైనంత ఎక్కువరెస్ట్ ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోందట. మరోవైపు గిల్ ప్రస్తుతం వైట్ బాల్ ఫార్మాట్ లలో వైస్ కెప్టెన్ గా కొనసాగుతున్నాడు. టీ20ల్లో సూర్య కుమార్ యాదవ్.. వన్డేల్లో రోహిత్ శర్మ డిప్యూటీగా కొనసాగుతున్నాడు. భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని గిల్ కు వైస్ కెప్టెన్సీ ఇవ్వాలనే ఆలోచనలో బీసీసీఐ ఉన్నట్టు తెలుస్తుంది. ఇంగ్లాండ్ తో జూన్ 20 నుంచి టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. ఐపీఎల్ అయిపోయిన వెంటనే వారం రోజుల గ్యాప్ లో భారత జట్టు ఇంగ్లాండ్ కు పయనమవనుంది. జూన్ 20 నుంచి ఇంగ్లాండ్ వేదికగా 5 టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ఆడాల్సి ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ 2025-27 సైకిల్ లో టీమిండియాకు ఇదే తొలి సిరీస్. ఈ సిరీస్ కు భారత జట్టును మే రెండో వారంలో ప్రకటించే అవకాశం ఉంది. ఈ సారి ఇండియా ఎక్కువగా యంగ్ ప్లేయర్లతోనే బరిలోకి దిగబోతుంది. ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ కు ముందు ఇంగ్లాండ్ లయన్స్ తో యంగ్ ఇండియా రెండు ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ల సిరీస్ ఆడుతుంది. హెడ్డింగ్లేలో జూన్ 20 న తొలి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. సిరీస్‌లోని మిగతా నాలుగు టెస్టులకు ఎడ్జ్‌బాస్టన్, లార్డ్స్, ఓల్డ్ ట్రాఫోర్డ్ ఓవల్ వేదికలు కానున్నాయి. 2021-22 చివరిసారిగా భారత్ ఇంగ్లాండ్ లో పర్యటించింది. ఈ సిరీస్ 2-2 తో సమంగా ముగిసింది. గత ఏడాది ప్రారంభంలో ఇంగ్లాండ్, భారత్ చివరిసారిగా టెస్ట్ సిరీస్ ఆడాయి.

# మిరాకిల్ జరిగితేనే ప్లే ఆఫ్స్: సన్ రైజర్స్ టాప్- 4 కు రావాలంటే ఇలా జరగాలి!





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో సన్ రైజర్స్ ప్లే ఆఫ్స్ అవకాశాలు దాదాపుగా ముగిశాయి. ఏదైనా అద్భుతంగా జరిగితే తప్ప హైదరాబాద్ జట్టు ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించడం దాదాపు అసాధ్యం. పది మ్యాచ్‌ల్లో ఏడింటిలో ఓడి ప్లే ఆఫ్స్ రేసు నుంచి దాదాపు వైదొలిగిన సన్ రైజర్స్ హైదరాబాద్ సొంతగడ్డపై మరో మ్యాచ్‌కు సిద్ధమైంది. ప్లేఆఫ్స్ రేసులో ముందంజ వేయాలని ఆశిస్తున్న ఢిల్లీ క్యాపిటల్స్ తో సోమవారం(మే 5) ఉప్పల్ స్టేడియంలో అమీ తుమీ తేల్చుకోనుంది. సన్ రైజర్స్ ప్లే ఆఫ్స్ కు క్వాలిఫై అవ్వాలంటే ఏం జరగాలో ఇప్పుడు చూద్దాం.

సన్ రైజర్స్ 10 మ్యాచ్ ల్లో 3 విజయాలతో 6 పాయింట్లతో పాయింట్ల పట్టికలో 9 స్థానంలో ఉంది. మరో నాలుగు మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. వీటిలో నేడు ఢిల్లీ క్యాపిటల్స్ తో తలపడనుంది. ఆ తర్వాత కోల్ కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. మొదట ఈ నాలుగు మ్యాచ్ ల్లో సన్ రైజర్స్ భారీ విజయం సాధించాలి. అదే సమయంలో కోల్ కతా ఒక మ్యాచ్ లో ఓడిపోవాలి. ఇక ముంబై లేదా గుజరాత్ తాము ఆడబోయే మిగిలిన అన్ని మ్యాచ్ లు ఓడిపోవాలి. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జయింట్స్ తాము ఆడబోయే చివరి మ్యాచ్ ల్లో ఒకటి కంటే ఎక్కువ గెలవకూడదు.

సన్ రైజర్స్ మిగిలిన మూడు మ్యాచ్ ల్లో గెలిచినా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (16), పంజాబ్ కింగ్స్ (15) కంటే వెనకే ఉంటుంది. మంగళవారం (మే 6) గుజరాత్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య జరగబోయే మ్యాచ్ లో ఏ జట్టు గెలిచినా 16 పాయింట్లు సాధిస్తుంది. ఈసీజన్ లో ఎలా చూసుకున్నా సన్ రైజర్స్ టాప్ -3 లో ఉండే అవకాశం కనిపించడం లేదు. నాలుగో స్థానం ఆరాటపడుతున్న సన్ రైజర్స్ కు తాము ఆడబోయే నాలుగు మ్యాచ్ లు గెలవడంతో పాటు మిగిలిన మ్యాచ్ ల ఫలితాల కోసం ఎదురు చూడాల్సి ఉంది. ఒకవేళ నేడు జరగబోయే మ్యాచ్ లో సన్ రైజర్స్ ఓడితే ప్లే ఆఫ్స్ నుంచి అధికారికంగా నిష్క్రమిస్తుంది.

# ఇంగ్లండ్ పర్యటనకు భారత్-ఎ జట్టు.. మే 25న తొలి బృందం!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్‌తో జరగనున్న కీలకమైన ఐదు టెస్టుల సిరీస్‌కు ముందు, భారత సీనియర్ జట్టుకు అవసరమైన సన్నాహకాలను అందించేందుకు భారత్-ఎ జట్టు ఇంగ్లండ్ పర్యటనకు సిద్ధమవుతోంది. భారత్-ఎ జట్టులోని తొలి బృందం మే 25న ఇంగ్లండ్‌కు బయలుదేరే అవకాశాలున్నాయి. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఇప్పటికే అవసరమైన ప్రయాణ ఏర్పాట్లను ప్రారంభించినట్లు తెలిసింది.

ఈ పర్యటనలో భాగంగా భారత్-ఎ జట్టు, ఇంగ్లండ్ లయన్స్‌తో 3 నాలుగు రోజుల మ్యాచ్‌లను ఆడనుంది. మే 30న క్యాంటర్‌బరీ వేదికగా తొలి మ్యాచ్ ప్రారంభమవుతుంది. సీనియర్ జట్టు ఇంగ్లండ్‌తో జూన్ 20 నుంచి టెస్ట్ సిరీస్ ఆడనున్న నేపథ్యంలో, అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు ఈ మ్యాచ్‌లు కీలకం కానున్నాయి. ప్రస్తుతం జట్టును అధికారికంగా ప్రకటించనప్పటికీ, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సీనియర్ సెలక్షన్ కమిటీ గుర్తించిన ఆటగాళ్ల బృందానికి సంబంధించిన లాజిస్టిక్స్ ప్రక్రియను బీసీసీఐ వేగవంతం చేసింది. పలువురు ఆటగాళ్ల పాస్‌పోర్ట్‌లు, జెర్సీ సైజుల వివరాలను సేకరించినట్లు సమాచారం. ఐపీఎల్ నాకౌట్ దశకు చేరుకోని ఆటగాళ్లు ముందుగా మే 25న బయలుదేరే బృందంలో ఉంటారని, మిగిలిన వారు తమ ఐపీఎల్ బాధ్యతలు ముగిసిన తర్వాత జట్టుతో కలుస్తారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, టెస్ట్ సిరీస్ ఆడనున్న ప్రధాన జట్టు ఆటగాళ్లు జూన్ మొదటి వారంలో ఇంగ్లండ్‌కు వెళ్లే అవకాశం ఉంది. ముఖ్యంగా, కొందరు సీనియర్ ఆటగాళ్లు అక్కడి వాతావరణానికి అలవాటు పడేందుకు, ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్‌కు బదులుగా రెండో అనధికారిక టెస్టు మ్యాచ్‌లో ఆడాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే, వారి ఐపీఎల్ ప్రదర్శన, మెడికల్ టీమ్ క్లియరెన్స్‌పై ఇది ఆధారపడి ఉంటుంది. గతంలో ఆస్ట్రేలియా పర్యటనలోనూ ఇదే తరహాలో ధ్రువ్ జురెల్, కేఎల్ రాహుల్ వంటి ఆటగాళ్లు ముందుగా వెళ్లి అక్కడి 'ఎ' జట్టుతో మ్యాచ్‌లు ఆడారు. సుదీర్ఘమైన ఐపీఎల్ సీజన్ తర్వాత ఆటగాళ్లకు తగిన విశ్రాంతి, కోలుకునే సమయం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ వేసవిలో భారత్-ఎ జట్టుతో పాటు భారత అండర్-19, మహిళల జట్టు, మిక్స్‌డ్ డిజేబిలిటీ జట్లు కూడా ఇంగ్లండ్‌లో పర్యటించనున్నాయి. భారత మహిళల జట్టు ఐదు టీ20లు, మూడు వన్డేలు ఆడనుండగా, అండర్-19 జట్టు ఐదు వన్డేలు, రెండు టెస్టుల్లో తలపడే అవకాశం ఉంది.

# త్రివిక్రమ్ కు పెద్ద పరీక్షే!



థగ్ లైఫ్ ప్రమోషన్స్ కోసం త్రిష కృష్ణన్ చీర లుక్‌లో చూడముచ్చటగా ఉంది

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ త్వరలోనే విక్టరీ వెంకటేష్ తో కలిసి వర్క్ చేయడానికి రెడీగా ఉండగా, ఆ ప్రాజెక్టు ఇప్పుడు ఆల్మోస్ట్ కన్ఫర్మ్ అయినట్టు తెలుస్తోంది. అల్లు అర్జున్ నుంచి ఓ చిన్న పర్మిషన్ వస్తే వెంకీ- త్రివిక్రమ్ ప్రాజెక్ట్ అఫీషియల్ గా అనౌన్స్ కానుంది. అయితే ఈ సినిమాకు పెద్దగా అడ్డంకులు కూడా ఏమీ ఉండకపోవచ్చు. బన్నీ ఆల్రెడీ అట్లీ సినిమాతో బిజీగా ఉన్నాడు కాబట్టి అట్లీ సినిమా పూర్తి చేసుకుని బన్నీ ఫ్రీ అయ్యే టైమ్ కు వెంకీతో సినిమాను ఫినిష్ చేసి త్రివిక్రమ్ కూడా రెడీగా ఉంటాడు. కాబట్టి బన్నీ నో చెప్పడానికి కూడా పెద్దగా రీజన్స్ ఏమీ లేవు. అయితే వెంకీతో చేయబోయే ఈ సినిమా త్రివిక్రమ్ కు ఓ పెద్ద ఛాలెంజ్ కాబోతుంది.

వెంకటేష్- త్రివిక్రమ్ కాంబినేషన్ ఇప్పటిది కాదు. వీరి కాంబినేషన్ లో ఇప్పటికే నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి లాంటి క్లాసిక్ సినిమాలొచ్చాయి. అయితే త్రివిక్రమ్ ఆ సినిమాలకు డైరెక్టర్ కాదు. ఆ రెండు సినిమాలకు త్రివిక్రమ్ కేవలం రైటర్ గా మాత్రమే పని చేశాడు. ఆ సినిమాల్లో త్రివిక్రమ్ రైటింగ్ గురించి ఇప్పటికీ గొప్పగా చెప్పుకుంటూ ఉంటారు. త్రివిక్రమ్ డైరెక్టర్ అయినప్పటి నుంచి వీరిద్దరి కలయికలో సినిమా ఎప్పుడొస్తుందా అని దగ్గుబాటి ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారు. కానీ ఇప్పటివరకు వీరి కాంబినేషన్ లో సినిమా రాలేదు. ఇప్పుడది కార్యరూపం దాలుస్తుందని తెలియడంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమా నుంచి ఆడియన్స్ కొత్త కథను, కొత్త ఎంటర్టైన్మెంట్ ను ఆశిస్తున్నారు. అయితే త్రివిక్రమ్ కు ఈ ప్రాజెక్టు వల్ల చాలా ఒత్తిడే ఉండనుంది. ఆల్రెడీ మొన్న సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాంతో అనిల్ రావిపూడి వెంకటేష్ బెంచ్‌మార్క్ ను చాలా భారీగా పెంచేశాడు. ఇప్పుడు త్రివిక్రమ్ దాన్ని మించిన సినిమా తీయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మంచి ఫామ్ లో ఉన్న టైమ్ లో త్రివిక్రమ్ వెంకీ కోసం చాలా బలమైన కథను రాయాలి. డైరెక్టర్ మీద నమ్మకంతో గుడ్డిగా ముందుకెళ్లే ప్రయత్నం దగ్గుబాటి బ్రదర్స్ తీసుకోరు. దాంతో పాటూ ఈ సినిమా కూడా సంక్రాంతికి రిలీజ్ అంటున్నారు కాబట్టి కచ్ఛితంగా త్రివిక్రమ్ మూవీ సంక్రాంతికి వస్తున్నాం కంటే పెద్ద సక్సెస్ అవాలి. అన్నింటికంటే ముఖ్యంగా త్రివిక్రమ్ ఈ సినిమాతో తన సత్తాను చాటకపోతే ఆ ఎఫెక్ట్ తను అల్లు అర్జున్ తో చేయబోయే నెక్ట్స్ ప్రాజెక్ట్ పై పడుతుంది. కాబట్టి ఈ ప్రాజెక్టు త్రివిక్రమ్ కు చాలా పెద్ద ఛాలెంజనే చెప్పాలి.





సమంత రూత్ ప్రభు కంటే క్యాజువల్ స్టైల్‌ను ఎవరు బాగా నెయిల్ చేయగలరు?

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com